నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 08, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



4 లో..

## 11.5 టన్నుల గంజాయి దహనం

ఎస్పీ రోహిత్ రాజు



2 లో..

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-జిల్లాలోని 06 పోలీస్ స్టేషన్లలో నమోదైన 33 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 11,545 కేజిల నిషేధిత గంజాయిని హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ గంజాయి విలువ 28 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని

## సారొచ్చారంటే సత్వరపరిష్కారమే



- ఆదివాసీ గ్రామాలను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఎంపిఓ.
- మా గూడేలల్లో సమస్యలు పరిష్కరించిన అధికారి ఆయనే అంటున్న ఆదివాసీలు.
- ఎంపిఓ ను కలిసిన 9 వలస ఆదివాసి గ్రామాల ప్రజలు.

2 లో..



పినపాక సూర్య (మేజర్ న్యూస్)- పినపాక మండలంలో పలు గ్రామాలలో అనాదిగా తిష్టవేసిన అనేక సమస్యలు పినపాక మండల పంచాయతీ అధికారిగా విధులలోకి చేరిన వెంకటేశ్వరరావు రాకతో మండలంలో ఉన్న సమస్యలు పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నారు.వలస ఆదివాసి గ్రామాలలో ఎంపీఓ చొరవతో నీటి సమస్యలు తెలుసుకొని పరిష్కరించారు.

## ఇసుక ర్యాంపు ఏర్పాటు గృహ యజమానులకు ఊరట

- సుదీర్ఘకాలం తర్వాత “మన ఇసుక-మన వాహనం” అందుబాటులోకి తెస్తున్నాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- చాటివారిగూడెం ఇసుక ర్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే

2 లో..

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- సుదీర్ఘకాలం తర్వాత కొత్తగూడెం కేంద్రంలో ఇసుక ర్యాంపు ప్రారంభించుకోవడంవల్ల గృహ యజమానులకు ఊరట లభిస్తుందని, ప్రభుత్వ అభివృద్ధిపనులు సైతం వేగవంతంగా జరుగుతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.



## స్మశాన వాటికలో రేషన్ బియ్యం

- అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత
- మామూళ్ల మత్తులో అధికారులు...
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులు. డీలర్ల పై కూడా
- అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు.



2 లో..



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- స్మశానవాటికే వీరికి అడ్డా ..డీలర్లదే పైచేయి ..అధికారుల కళ్ళు కప్పి రేషన్ షాపులకు వెళ్లాల్సిన రేషన్ బియ్యం దొడ్డిదారిన శ్మశానవాటికకు చేరుకుంటుంది .శ్మశానవాటికకు రేషన్ బియ్యం పోవటమేంటీ అని ఆశ్చర్యపోవాల్సిందే ..వివరాల్లోకి వెళితే

## నూతన పద్ధతులతో అధిక లాభాలు

ఎమ్మెల్యే కూనంనేని




2 లో..

వ్యవసాయరంగంలో ఆధునిక విజ్ఞానాన్ని జోడిస్తే మెరుగైన ఫలితాలు

## వనం నుండి జనంలోకి పగిడిద్దరాజు



4 లో..

# సారోచ్చారంటే... సత్వర పరిష్కారమే...



సరియైన రహదారి వసతులు లేని, మంచినీటి లభ్యత అంతంత మాత్రమే ఉన్న వలస ఆదివాసి గ్రామాలను ఇంతవరకు ప్రత్యక్షంగా ఇన్నిసార్లు పర్యవేక్షించిన అధికారే లేడని ఆదివాసీ గూడేల ప్రజలే ఎంపీఓ వెంకటేశ్వరరావు ను అభినందించారు.సమస్య తెలపగానే తమ గ్రామాలకు వచ్చారని, గతంలో తాగునీటి కోసం అనేక సమస్యలు పడ్డామని పినపాక మండలంలోని తొమ్మిది ఆదివాసి వలస గ్రామాల ప్రజలు పంచాయతీ అధికారి పనితీరును కొనియాడారు.సుందరయ్య నగర్ గ్రామంలో తాగు నీటి సమస్యను తెలుసుకొని తమ గ్రామానికి వచ్చి వెంటనే స్పందించి సాయంత్రం వరకు అక్కడే ఉండి పనిచేసే తమ గ్రామానికి తాగునీరు అందించారని, తన విధుల పట్ల అంకితభావంతో పని చేశారని ఎంపీఓ వెంకటేశ్వరరావుకి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు .సమస్యకు సత్వర పరిష్కారమే దొరుకుతుందన్న నమ్మకంతోనే 9



గ్రామాల వలస ఆదివాసి ప్రజలు బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పినపాక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీఓ వెంకటేశ్వరరావును కలిసారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఇలాంటి అధికారి ఉంటేనే తమ సమస్యలు దూరం అవుతాయని గిరిజనులు తెలియజేశారు. ఇంతకాలం తమ కష్టాలు విన్నవారే కానీ తీర్చిన వారు లేరన్నారు. ఎంపీఓ వచ్చిన అనతి కాలంలోనే సార్ కు చెబితే సమస్య తీరుతుంది అనే నమ్మకం మండలంలో కలిగిందని వారి అన్నారు.గిరిజన గ్రామాల ప్రజల సమస్యలు విన్న ఎంపీఓ వెంకటేశ్వరరావు స్పందిస్తూ వెంటనే గ్రామాలను సందర్శిస్తానని వారికి తెలియజేశారు.కొద్ది రోజుల్లోనే తాగునీటి సమస్యను పూర్తిగా జిల్లా అధికారులు, మండల అధికారుల సమన్వయంతో పూర్తి చేస్తానని తెలియజేశారు. తాను కేవలం తన విధులు మాత్రమే నిర్వహిస్తున్నారని కొత్తగా గ్రామాలకు చేసింది ఏమీ లేదన్నారు.ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందుకున్న ఈ అధికారి తన విధుల పట్ల మరింత అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో పినపాక మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించి,మరెన్నో అవార్డులు అందుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## 11.5 టన్నుల గంజాయి దహనం

-ఎస్పీ రోహిత్ రాజు



జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజ్, సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ సిఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐ ఎంటిఓ, ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు, ఆరెఎస్సై జగన్ ల ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతితో ఈ నిషేధిత గంజాయిని దశల వారీగా దహనం చేయడం జరిగింది. ముందుగా జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్డిపిఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేశామని తెలిపారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని, ఈ విధంగా అసాంఘిక కార్యాలపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, డిఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐలు, సీఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపు ఏర్పాటు గృహ యజమానులకు ఊరట

లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ పరిధిలోని చాటివారిగూడెంలో "మన ఇసుక-మన వాహనం"పేరుతో ఏర్పాటుచేసిన ఇసుక ర్యాంపును గురువారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలకు ఇసుక అందుబాటులో లేకపోవడం వల్ల నియోజకవర్గ కేంద్రంతోపాటు పరిసర గ్రామాల గృహ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడటాన్ని గుర్తించి ఇసుక ర్యాంపు ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు. స్థానికంగా ఇసుక కొనుగోలు చేసే వెసులుబాటుతో ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని అదేవిధంగా నియోజకవర్గంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయన్నారు. గృహ యజమానులకే కాకుండా పరోక్షంగా వేలాది మంది భవన నిర్మాణరంగ కార్మికులకు ఉపాధి మెరుగుపడుతుందని తెలిపారు. మరిన్ని ర్యాంపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసిన ర్యాంపును సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. ర్యాంపు ప్రారంభ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మండల తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో చలపతిరావు , పంచాయతిరాజ్ ఏఈ రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శివాని, ఎస్ ఆర్ వో రాము, ఎంపీపీ సోనా, ఎంపిటిసి గోవింద్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ కూచిపూడి జగన్నాథం, స్థానికులు భూక్యా దస్రు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారు ప్రసాద్,మురళి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, పూనేం శ్రీనివాస్, మిర్యాల రాము, ఎండి గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో రేషన్ బియ్యం





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- బద్రాద్రికొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని గోలియా తండ పంచాయతీలో ఉన్న స్మశాన వాటికలో అక్రమంగా నిలువచేసిన రేషన్ బియ్యం.. పేదలకు చేరవలిసిన బియ్యాన్ని డైరెక్టుగా డీలర్ల వద్ద దళారులు కొనుగోలు చేసి వేరు వేరు ప్రాంతాలకు అధిక ధరలకు తరలిస్తున్నారు . తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం నిర్మించిన స్మశానవాటికలో అడ్డాగా చేసుకొని బియ్యంను నిల్వ చేశారు. టేకులపల్లి పోలీస్ లకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సుమారు రాత్రి 10 గంటల సమయంలో తనిఖీ చేయగా స్మశాన వాటిక రూములలో సుమారు 98 క్వింటాల బియ్యం దొరికినట్లు పోలీస్లు తెలిపారు. ఈ తనిఖీలు సీఐ సురేష్ ఎస్సై సైదా రాహూఫ్ లు పిడిఎస్ బియ్యం పై విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనిలో రేషన్ డీలర్ల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణం లో దర్యాప్తు చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పద్ధతులతో అధిక లాభాలు-ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-వ్యవసాయ రంగంలోకి వచ్చిన నూతన పద్ధతులలో అవలంబిస్తే తక్కు ఖర్చుతో అధిక దిగుబడిని పొందేందుకు వీలుంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. త్రి ఇంక్లైన్ కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన కిసాన్ మేళా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సులో కూనంనేని మాట్లాడాతూ వ్యవసాయరంగంలో అధునాతన పరిజ్ఞానాన్ని జాడిస్తేనే ఆశించిన ఫలితాలు దక్కుతాయని అన్నారు. ప్రస్తుతం అధునాతనమైన వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి వచ్చాయని వాటి ద్వారా పెట్టుబడితోపాటు సమయం ఆదా అవుతుందని చెప్పారు. వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తగిన సలహాలు సూచనలు అందజేయాలని, శాస్త్ర వేత్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునే అంశాలపై రైతులకు అవగాహల కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు అభ్యుధయన రైతులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం వివిధ కంపినీలు, వివ్యవసాయ శాఖా అధికారులు ఏర్పాటుచేసిన స్టాల్స్ను తిలకించారు. కార్యక్రమంలో అధికారులు బాబు రావు, సూర్యనారాయణ, వెంకట్రావు, దామోదరరెడ్డి, వీరహన్మంతరావు, అలీ, రమేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రవి సీడ్స్ అధినేత రవి, వ్యవవసాయ శాఖా, అనుబంధ శాఖల అధికారులు దేశి డీలర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**– పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి.**




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – అంతర్జాతీయ మహిళా పోరాటం దినం స్ఫూర్తితో దేశంలో మోడీ అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా మహిళా లోకం ఉద్యమించాలని పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు యదళ్ళపల్లి సావిత్రి, జిల్లా నాయకురాలు రేసు సరిత అన్నారు. ఇల్లందు మండలం ఎల్లన్న నగర్ గ్రామంలో గురువారం పిఓడబ్ల్యూ ఇల్లెందు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ మార్చి 12వ తేదీన కొత్తగూడెంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. మనువాదాన్ని,మతోన్మాదాన్ని మరింతగా బలోపేతం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని ప్రజలలో ఉన్న విశ్వాసాలను వెనుకబాటుతనాన్ని ఆసరాగా తీసుకొని మత విశ్వాసాలను రెచ్చగొడుతూ అయోధ్య రామ మందిరం అంటూ రాముడిని రాజకీయ రొంపిలోకి దింపి మోడీ ప్రభుత్వం లబ్ధి పొందుతున్నాడన్నారు. మోడీ గత సంవత్సరం ఎర్ర కోటపై జెండా ఎగర వేస్తున్న సందర్భంలో నారీ శక్తి నారీ గౌరవం అని పలికిన మోడీ దేశం లోని మహిళలు అగౌరవంతో తలదించుకునే విధంగా బిల్కిస్ భానో అత్యాచార నిందితులను చట్టాన్ని, మానవతా విలువలను గాలికి వదిలేసి ఉల్లంఘించి జీవిత ఖైదీ పడ్డ వారిని విడుదల చేస్తున్నార ని మండిపడ్డారు. మహిళల పట్ల మోడీకి ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుందన్నారు. మణిపూర్ లో రెండు జాతుల మధ్య చిచ్చు రగిలించి మహిళలను వివస్త్రాలను చేసి అమానుషంగా అమానవీయంగా మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను ఘటనలను చూసి లోకమంతా అన్యాయమని గొంతెత్తి నినదించినా దేశ ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడకుండా విధ్వంసాలకు దాడులకు పాల్పడిన వారి పక్షాన నిలబడి వారు చేసిన ధారుణాలను బయటికి రాకుండా చేయడం బాధాకరమని వారు తెలిపారు. కర్ణాటకలో హీజాబ్ ధరించిన వారిపై ఆంక్షలు విధించి ముస్లిం అమ్మాయిలు చదువుకోకుండా ఆటంకం కలిగించడం దారుణమన్నారు. జైశ్రీరామ్ అంటూ అల్లరి మూకలు అరాచకాలకు పాల్పడ్డారని, మనువాద భావజాలాన్ని పెంచి పోషించడంలో భాగమేనని సాంప్రదాయం సనాతన ధర్మం పేరిట ఒకనాడు స్త్రీల పాలిట శాపంగా మారిన దురాచారాలను భారత మహిళలపై ప్రయోగించేందుకే మనువాద భావాజాలాన్ని పెంచి పోషిస్తున్నారని వారు విమర్శించిన్నారు. భారతదేశంలోని మహిళలు స్త్రీపురుష సమానత్వం కై పోరాడుతూ మనువాద భావజాలానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు రోజా, ఇస్లావత్ బుజ్జి, అజ్మీర సుగుణ, బానోతు రామి, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు బుర్ర రాఘవులు, ఇస్లావత్ కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభినందన సభ



**– ఖమ్మం బయలుదేరిన ఇల్లెందు టీఆర్ఎస్ ముఖ్య నాయకులు.**

ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్) – ప్రముఖ గ్రానైట్ వ్యాపారి, పేద ప్రజల అప్పన్న హస్తం ప్రజా సేవకుడు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభకు రెండవసారి ఏకీభ్రంగా ఎన్నికై తొలిసారి ఖమ్మం వస్తున్న సందర్భంగా ఖమ్మంలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన అభినందన సభ, కు (కెసిఆర్ కు కృతజ్ఞత సభ ) ఇల్లందు నుండి ఖమ్మం కు బి.ఆర్. ఎస్ ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున గురువారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట గౌడ్, ఇల్లందు ఏరియా బొగ్గు గని కార్మిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు సుదర్శనం రంగనాథ్, ఇల్లందు పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు ఎలమందల వాసు, జెకె శ్రీను తోట లలిత శారద, వాంకుడోత్ తార,కొడకంచి పద్మ,గిన్నారపు లలిత, సిలువేరు అనిత,సిలివేరు సత్యనారాయణ,మండల బి ఆర్ ఎస్ మహిళ అధ్యక్షురాలు ఖమ్మంపాటి రేణుక,నెమలి పద్మ, నాయకులు, జబ్బార్ డబల్ బెడ్ రూమ్ చైర్మన్ దేరంగుల పోశం, ఎర్రబెల్లి కిష్టయ్య, సన రాజేష్, ముత్యాల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలు



అశ్వాపురం,సూర్య (మేజార్ న్యూస్) – మండలపరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా అధికారులకు,ప్రజాప్రతినిదులకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సెలవు దినాలు ఉపయోగించుకునేలా సహకరించండి



**– మండల పంచాయతీ కార్యదర్శులు**

అశ్వాపురం,సూర్య (మేజార్ న్యూస్) – ప్రభుత్వ సెలవు దినాల్లో మార్చ్ 8,9,10 స్పెషల్ డ్రింకింగ్ వాటర్ డ్రైవ్ మార్చి 7 నుంచి 15 వరకు లో పంచాయతీ కార్యదర్శులు అందరూ విధులకు హాజరు కావాలని పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మండల పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయిలో ప్రతి పనిలో ముందు వరుసలో ఉండి పని చేసే కార్యదర్శులందరికి సెలవు దినాల్లో పని చేయించడం వలన తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ప్రభుత్వ సెలవు దినాలు ఉపయోగించుకునేలా తమకు సహకరించవలసిందిగా అదే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పంచాయతి కార్యదర్శుల సమస్యల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోనేలా చూడాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు , ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీడీవో వర ప్రసాద్ లకు అశ్వాపురం మండల పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు.అందుకు ఎమ్మెల్యే , ఎంపీపీ, ఎంపీడీఓ సానుకూలంగా స్పందించడం జరిగింది.

# మహిళలు అన్నీ రంగాల్లో ముందుండాలి

**– మహిళా దినోత్సవ వేడుకలలో జిఎం జాన్ ఆనంద్**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి సేవాసమితి ఇల్లందు ఏరియా వారి ఆధ్యరంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి0చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో పురుషులతోపాటు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మహిళలు ర్యాలీగా వెళ్లి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ పంపిణి చేసారు. తరువాత సింగరేణి పాఠశాల నుండి సి.ఇ.ఆర్ క్లబ్ వరకు ర్యాలీ ని నిర్వహించారు. తదుపరి ముఖ్య అతిధిగా సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ తో పాటు ఇతర ప్రముఖ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిచారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా ఇల్లందు ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి హాజరై మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భముగా పలువురు అతిధులు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని, సెలవు లేకుండా శ్రమించే నిరంతర శక్తి మహిళ అని, నిత్యం కుటుంబము గురించే ఆలోచించే ఏకైక వ్యక్తీ అని, కొద్దికాలంగా మహిళలు అన్ని రంగాలలో వృద్ధి చెందుతున్న ఇంకా ఆడ–మగ బెధలున్నాయని, ఇది తొలిగి సమాన హక్కులు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భముగా మహిళలకు ఆటలు, పాటలు, నాటికలు, వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆటల పోటీలలో గెలుపొందిన వారికీ మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికీ బహుమతులు అందజేసి ఉత్తమ మహిళలుగా ఎంపికైన పలువురిని సన్మానించారు. తదుపరి సింగరేణి సేవా సమితి ద్వారా ఉచిత శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో డిజియం.(పర్సనల్) జి.వి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, లేడీస్ క్లబ్ సెక్రటరీ మణి మల్లయ్య, డా. విజయలక్ష్మి, డా.కల్పన, డా.కవిత, సేవా సెక్రెటరీ కె.విజయ, ఉష శ్రీ ప్రహలాద్, సేవా సమితి సభ్యులు, ఉద్యోగుల కుటుంబాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులు వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించాలి

**– భద్రతపై అవగాహన కల్పించిన జేకే 5 పిఓ బొల్లం వెంకటేశ్వర్లు**

ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్)–స్థానిక జే.కే 5 ఉపరిత గనిలో పనిచేస్తున్న కార్మికులకు గని ప్రాజెక్ట్ ఆఫీసర్ బోల్లం వెంకటేశ్వర్లు భద్రత పై అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గనిలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి తమ వ్యక్తిగత రక్షణ పరికరాలైన టోపీ, బూట్లు, రేడియం జాకెట్ ధరించాలని అన్నారు. అంతేకాకుండా పనులు చేస్తున్న సమయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించరాదని, (జీరో హర్మ్) సింగరేణిని సాధించాలని, అలాగే పని స్థలంలో ఏకాగ్రతతో పని చేయాలని అన్నారు. మన లక్ష్యం ప్రమాద రహిత సింగరేణి అని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధనకు కృషి చేయాలనీ, రోజు వారి ఎండ తీవ్రత ను దృష్టి లో ఉంచుకొని ఉద్యోగులందరూ స్వీయ రక్షణ చర్యలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గని మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# వనం నుండి జనంలోకి పగిడిద్దరాజు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** – ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క భర్త పగిడిద్ద రాజు జాతరను మండల పరిధిలోని యాపలగడ్డలో అర్రెమ్ వంశీయులు ప్రతి సంవత్సరం ఘనంగా మూడు రోజులపాటు నిర్వహిస్తుంటారు. రెండవ రోజైన గురువారం వనదేవతను వనం నుండి జనంలోకి ఆదివాసి సంప్రదాయాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా తీసుకువచ్చి సమ్మక్క పగిడిద్దరాజు ఎదురిల్లు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం యాపలగడ్డ సమీపంలోని గద్దెలపై ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకై ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం అర్రెమ్ వంశీయులు జాతర నిర్వాహకులు ఆదివాసి సాంప్రదాయాల నడుమ జోగు కు వెళ్ళుట, వనదేవతలను గంగా స్నానం చేయించుట కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుండాల సీఐ రవీందర్ ఎస్సై కిన్నెర రాజశేఖర్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. జాతర సందర్భంగా ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లా స్థాయిలో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో అర్రెమ్ వంశీయులు,జాతర నిర్వాహకులు, వడ్డెలు, తలపతులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



కొత్తగూడెం, సూర్య( మేజర్ న్యూస్) – అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ మహిళా ఉద్యోగులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారన్నారు. మహిళా లేకపోతే ప్రపంచం నడవదని తెలిపారు. నదులు పేరు మహిళలు పేరునే ఉన్నాయని, మహిళలు వద్ద శాంతి సహనం ఉందన్నారు. పురుషుల కంటే మహిళలు బలంగా ఉన్నట్లు చెప్పారు. మహిళలలు ఎక్కడ పోటీ పడాలో అక్కడే పోటీ తున్నారని కొనియాడారు. మహిళల్లో మాతృత్వం ఉందన్నారు. మహిళా దినోత్సవం జరిపే అవసరం ఎందుకు వచ్చిందని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో ఉన్న దేశాల్లో కొన్ని కారణాల వల్లన కొంత మంది పై కొన్ని పరిమితులు విధించించడం జరిగిందని, దానివలన వచ్చే చిన్న చూపును తొలగించడానికి సాంఘిక భావం తెలపడానికి ఈ మహిళా దినోత్సవమని వివరించారు. మహిళలు పోషిస్తున్న పాత్రే కీలకమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గన్యా, కలెక్టరేట్ సిబ్బంది శకుంతల, రమాదేవి, హైందవి, పద్మ, సౌజన్య, స్వాతి,నవ్య, తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతలను దర్శించుకున్న మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ లచ్చు పటేల్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని యాపలగడ్డ గ్రామంలో జరుగుతున్న పగిడిద్దరాజు జాతర కు మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెమ్ లచ్చు పటేల్ గురువారం సందర్శించి వనదేవతలను దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగిడిద్దరాజు జాతర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో పూర్తిస్థాయిలో జాతర అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో ఆదివాసి ఇలవేల్పుల జాతరలకు నిధులు కేటాయించాలని చర్చించామని తెలిపారు. వారు సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. అర్రెమ్ వంశీయుల ఇలవేల్పు పగిడిద్దరాజు, సమ్మక్కల కటాక్షం తోటే తనకు మేడారం ట్రస్ట్ బోర్డు పదవి లభించడం ఆనందంగా ఉందని తెలిపారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**–ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే**



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్)– అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భూక్య సోనా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ ను కట్ చేసి మహిళలందరినీ సాల్వాలతో సన్మానించి వేడుకను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు విచ్చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సోనా మాట్లాడుతూ తోటి మహిళా మణులకు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ ఎంపీటీసీ కొల్లు పద్మ,లక్ష్మీదేవి పల్లి ఎంపీటీసీ తేజావత్ భద్రమ్మ, కారుకొండ ఎంపిటిసి బుక్య స్వాతి, ప్రశాంత్ నగర్ ఎంపిటిసి శిరీష, అనిశెట్టిపల్లి ఎంపిటిసి నునావత్ గోవిందు, ఎంపీడీవో, ఎంపీవో ,సూపర్డెంట్, ఆఫీస్ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మహారాణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎప్పుడు, ఎందుకు, ఎలా మొదలైంది?**
**-మార్చి 8నే ఎందుకు జరుపుకోవాలి?**
**-మహిళా దినోత్సవం సందర్భంగా సూర్య ప్రత్యేక కథనం.**
**-2024 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్**

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– లింగ సమానత్వం, సమాజంలో మహిళల పాత్ర, మహిళలపై వేధింపులు, మహిళలకు సమాన హక్కులు వంటి వాటిపై అవగాహన కల్పించడమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రకటించడంలోని ఉద్దేశం. ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని ప్రత్యేక థీమ్‌తో జరుపుకుంటారు. 2024 ఏడాదికి సంబంధించి ' ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్' అని థీమ్‌తో ఇంటర్నేషనల్ విమెన్స్ డేని నిర్వహిస్తున్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. దీనిని ఐక్యరాజ్య సమితి గుర్తించి, ప్రతి ఏటా నిర్వహిస్తోంది. దీని పుట్టుకకు బీజాలు 1908లో పడ్డాయి. తక్కువ పని గంటలు, మెరుగైన జీతం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 15 వేల మంది మహిళలు ప్రదర్శన చేశారు. ఈ మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. సామాజికంగాను, రాజకీయాల్లోనూ, ఆర్థిక రంగంలోనూ మహిళలు ఎంత మేరకు ఎదిగారో తెలుసుకుని వేడుక చేసుకునే రోజుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం మారిపోయింది. వాస్తవంగా.. కొనసాగుతున్న అసమానతలపై అవగాహన పెంచేందుకు ధర్నాలు, నిరసనలు నిర్వహించటం ఈ దినోత్సవం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం. కుటుంబ, ఆర్థిక భారాలను సైతం నేడు స్త్రీ శక్తి లాగుతోంది. ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోంది. మేం ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారు. సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు.ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలన్న ఆలోచన క్లారా జెట్కిన్ అనే ఒక మహిళది. కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో






జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో ఆమె ఈ ప్రతిపాదన చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు క్లారా జెట్కిన్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 2011లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శతాబ్ది వేడుకలు కూడా జరిగాయి. 1975వ సంవత్సరంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించింది. అంతేకాదు ప్రతి ఏటా ఏదో ఒక ఇతి వృత్తం ( థీమ్ )తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 'గతాన్ని వేడుక చేసుకోవడం, భవిష్యత్తుకు ప్రణాళికలు రచించుకోవడం' అని మొదటి థీమ్‌ను నిర్ణయించింది.మార్చి 8వ తేదీనే ఎందుకు జరుపుకోవాలి:– 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం, శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అప్పుడు తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును మంజూరు చేసింది. మహిళలు ఈ సమ్మెకు దిగిన రోజు జూలియన్ క్యాలెండర్ ప్రకారం ( అప్పట్లో రష్యాలో ఈ క్యాలెండర్‌నే అనుసరించేవాళ్లు ) ఫిబ్రవరి 23 ఆదివారం. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం చూస్తే అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన ( ప్రపంచవ్యాప్తంగా అత్యధిక దేశాల్లో ఇప్పుడు అమలులో ఉన్నది గ్రెగోరియన్ క్యాలెండర్ ) అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు.ఈ లోకంలో స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు. మరి.. మనల్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'ని స్మరించుకోవడం మన అందరి బాధ్యత. తల్లిగా లాలిస్తూ.. చెల్లిగా తోడుంటూ.. భార్యగా బాగోగులు చూస్తూ.. సేవకురాలిలా పనిచేస్తూ.. కుటుంబ భారాన్ని మోస్తూ... సర్వం త్యాగం చేస్తుంది మహిళ. అంతటి గొప్ప మహిళకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే సమయం ఇదే. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'ఆమె'కు చక్కని బహుమతి అందించడమే కాకుండా.. మనసారా శుభాకాంక్షలు తెలియజేయండి.



# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు









ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)జిల్లా కేంద్రంలో గల ఎస్.ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో జిల్లా యువజన కాంగ్రెస్ సూపర్ శక్తి షీ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ అడ్వకేట్ వనం కృష్ణవేణి ప్రముఖ ఎండోక్రైనాలజి , మహిళ ఫిజీషియన్ డాక్టర్ కావ్య చంద్ యోగా ట్రైనర్ కవిత హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని సూపర్ శక్తి షీ జిల్లా కో- ఆర్డినేటర్ హారిక నాయుడు అధ్యక్షత స్వర్గీయ వీరవనితలు మదర్ థెరీసా, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళా సాధికారత దేశంలో ప్రస్తుత పరిస్థితులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళా చట్టాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళలు పోషక ఆహారం లోపం తో ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్య రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. అలాగే ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి గారు విశిష్ట అతిథిగా హాజరై ఆశా వర్కర్లకు, మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మహిళా వర్కర్లకు సన్మానించి వారికి సేవకు గుర్తింపుగా సూపర్ శక్తి షీ ప్రసంశ పత్రలు అందజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ సూపర్ శక్తి షీ కమిటీ ఏర్పాటు తద్వారా టీనేజ్ అమ్మాయిలకు ఈ సూపర్ శక్తి షీ కమిటీ ఏ విధంగా సహాయ పడుతుంది అని వివరించారు. అలాగే భరత దేశ చరిత్రలో మహిళలు రాణి రుద్రమ దేవి, చాకలి ఐలమ్మ , సరోజి నాయుడు,కస్తురిబా గాంధీ, దుర్గాబాయి దేశ్ ముఖ్, సావిత్రి భాయి పూలే ఇలా అనేక మంది వీర మహిళలు ఆదర్శం వారి జీవిత చరిత్ర నుండి ధైర్య సాహసాలు వారసత్వంగా మహిళలు అందరూ స్వికరించాలి అని అన్నారు. అలాగే మరొక విశిష్ట అతిథి సిటీ కాంగ్రెస్ మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను దృష్టిలో పెట్టుకొని మహాలక్ష్మి పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని మహిళల కోసం మొదటి నుండి పాటుపడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో శ్రీమతి ప్రియాంక గాంధీ నాయకత్వంలో దాదాపు సగటు పైగా సీట్లు మహిళలకు కేటాయించి అతి దారుణమైన పరిస్థితులు ఉంటే ఉత్తరప్రదేశ్ లాంటి ప్రాంతంలో మహిళలను ప్రోత్సహించిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీని తెలిపారు. మరో మరో విశిష్ట అతిథి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ మహిళా దినోత్సవం పేరుతో ఒక్కరోజులో జరుపుకొని శుభాకాంక్షలు తెలుపుకోవడంతో పని అయిపోకూడదు అని అన్నారు. దేశంలో ఎక్కడ ఏ మహిళకు అన్యాయం జరిగిన ప్రతి ఒక్క మహిళ స్పందించాలని ఇలా స్పందించటం తోటి మహిళ శక్తి ప్రపంచానికి తెలుస్తుందని అన్నారు. నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచం ఉరకలేస్తున్న సందర్భంలో ఇంకా కొంత మహిళలకు అవమానాలు అవహేళనలు ఎదురవటం దౌర్భాగ్యం అంటూ అన్నారు. మణిపూర్ లాంటి సంఘటనలు గుండెల్లో తలచి వేస్తున్నాయని వాపోయారు. మహిళలని చిన్న చూపు చూస్తే ఎంతటి వారికైనా తీవ్ర నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. మహిళలకు 30 శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం అధ్యక్షురాలు సూపర్ శక్తి షీ జిల్లా కోఆర్డినేటర్ హారిక నాయుడు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ సూపర్ శక్తి జిల్లా కోఆర్డినేటర్ గా నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకుంటూ ఆర్గనైజేషన్ మంచి పేరుతో పాటు ఇటు మహిళా యువ సోదరీమణులకు అన్ని విధాలా అండగా ఉంటా అని అన్నారు. రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లాలో సూపర్ శక్తి షీ కమిటీ గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసి పార్టీకి 35 సంవత్సరాల లోపు యవ సోదరి మునుల సేవలు అందించే విధంగా కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా కార్పొరేటర్ రావూరి కరుణా సైది రెడ్డి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ఖమ్మం అసెంబ్లీ అద్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితతోనే సమాజాభివృద్ధి

### ఐకేపీ ఆధ్వర్యంలో మహిళలకు ఆటలపోటీలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** : సింగరేణి(కారేపల్లి మార్చి7 )మహిళా సాధికారితతోనే సమాజాపురోగాభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో జీ.సురేందర్, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం కారేపల్లి సెర్ప్(ఐకేపీ) కార్యాలయంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురష్కరించుకోని మండలంలోని గ్రామసమాఖ్యల మహిళలకు వివిధ అంశాలల్లో ఆటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలకు ఎంపీడీవో,ఏపీఎం లు బహుమతులు అందజేశారు.ఈసంధర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళ శక్తిని గుర్తించిన ప్రభుత్వాలు వారిని ఉద్యోగ,ఉపాధి,ఆర్థిక,రాజకీయ రంగాల్లో ప్రోత్సహిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సహాన్ని అందిపుచ్చుకోని ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు ఇర్ప సుహాసిని,జిగట లక్ష్మి, సీసీలు చైతన్య, పగడాల పుష్ప,గౌసియా బేగం, విజయలక్ష్మి, వెంకన్న, అకౌంటెంట్ నాగలక్ష్మి,గ్రామ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు,గ్రామ సంఘాల సహాయకులు పాల్గొన్నారు.

## కారేపల్లి మోడల్ స్కూల్‌లో గర్ల్స్ ఎంపవర్‌మెంట్ క్లబ్ ఏర్పాటు




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి7)కారేపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్ నందు గురువారం బాలికా సాధికార సంఘం (గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్)ను ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షులుగా ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్, కన్వీనర్‌గా మహిళా ఉపాధ్యాయురాలు కే.అర్చన,సభ్యులుగా వైస్‌ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, మనితకుమారి, భానుచంద్రిక వ్యవహరించనున్నారు. క్లబ్ ప్రారంభ కార్యక్రమంలో కారేపల్లి పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ టీ.శ్రేష్ట కౌమారదశలో బాలికకలో వచ్చే మార్పులు,పరిశుభ్రత, పౌష్టికాహారం గురించి వివరించారు. బాలికలలో నెలకొన్న భయాలు, అందోళనలు తొలగించటానికి వారిని మానసికంగా, శరీరకంగా దృఢపర్చటానికి ఈ క్లబ్ ఎంతో ద్రోహదం చేస్తుందన్నారు.

## మధ్యాహ్న భోజన సమస్యలు పరిష్కారించాలి.. సీఐటీయు



**11న చలో కలెక్టరేట్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** : సింగరేణి(కారేపల్లి మార్చి7)మధ్యాహ్న భోజన పథకం అమలులో సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటియు ఆధ్వర్యంలో గురువారం ఎంఆర్‌సీలో వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లకు రావల్సిన బిల్లులు చెల్లింపులో జాప్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, గౌరవ వేతనం, గుడ్ల బడ్జెట్ విడుదలలో జాప్యంతో అప్పుల పాలవుతున్నట్లు వారు వినతిలో తెలిపారు.మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలపై ఈనెల 11న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దానిని జయప్రదం చేయాలని మధ్యాహ్న భోజన వర్కర్ల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మేకల స్వరూపరాణి, ఎం.మంగతాయి లు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకురాలు కే.లత తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ దుర్మరణం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ట్రాక్టర్ తిరగబడి బురదలో కురుకుపోయి ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన విషాద ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం గంగినేని గ్రామానికి చెందిన తమ్మిశెట్టి రమణయ్య (40) ట్రాక్టర్ తిరగబడి బురదలో కూరుకుపోయి మృతి చెందాడు. పెనుపల్లి మండలం రామచంద్ర రావు బంజర గ్రామ పరిధిలోని ఇటుకుల బట్టిలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిలో చేరాడు. ఇటుకలు తయారీ కోసం ట్రాక్టర్ తో మట్టిని తొక్కించే క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి పోవడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుందని ఇటుక బట్టి నిర్వాహకులు తెలియజేశారు. వియ్యం బంజర పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని



సహాయక చర్యలు చేపట్టి మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి వియ్యం బంజర్ ఎస్ ఐ కే వెంకటేష్ విచారణ చేపట్టారు.

# బి.జే.పి ఎలక్టోరల్ బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు నిషేధించింది

**బి.జే.పి, ఎస్.బి.ఐ ల మధ్య పొత్తును ఎత్తి చూపుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన**




**ఖమ్మం, సూర్య బ్యూరో :** జిల్లా నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో బి.జే.పి,ఎస్.బి.ఐ మధ్య పొత్తును ఎత్తి చూపుతూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ,నగర కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ , మహ్మద్ జావేద్ లు మాట్లతూ, సుప్రీంకోర్టు ఇటీవల బి.జే.పి ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి నిషేధించిందని,ఈ పథకం కింద స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని రాజకీయ పార్టీలను కోర్టు ఆదేశించిందని పేర్కొన్నారు. ఎన్నికల విరాళాలపై పూర్తి సమాచారాన్ని మార్చి 6, 2024లోపు బహిరంగపరచాలని ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ని ఆదేశించిందని తెలిపారు. ఎన్నికల్లో నల్లధనానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక చర్యగా ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా విస్తృతంగా స్వాగతించబడిందని ఎలక్టోరల్ బాండ్ పథకం యొక్క ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న అధికార బి.జే.పి, సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత ఇబ్బందులను ఎదుర్కొంటుందని విమర్శించారు. 2017లో పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి రాజకీయ పార్టీలు సమిష్టిగా 12,000 కోట్లకు పైగా అందుకోగా, బి.జే.పి ఒక్కటే 26,566.11 కోట్లను అందుకుందని,ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55శాతం ఉన్నాయని ఆరోపించారు. దాతల గురించిన సమాచారం పబ్లిక్‌గా మారిన తర్వాత, ఎంపిక చేసిన కార్పొరేట్‌లతో తన సంబంధాలను బహిర్గతం చేసే అవకాశం గురించి బీజేపీ స్పష్టంగా ఆందోళన చెందుతోందని, సమాచారాన్ని పంచుకోవద్దని మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ఒత్తిడి తెచ్చిందనివివరాలను పంచుకోవడానికి జూన్ 30, 2024 వరకు పొడిగించాలని కోరుతూ ఎస్.బి.ఐ సుప్రీంకోర్టులో ఒక దరఖాస్తును దాఖలు చేసిందన్నారు.మీకు తెలిసినట్లుగా, దేశంలోని అతి పెద్ద పూర్తిగా కంప్యూటరైజ్డ్ బ్యాంక్ ఎలక్టోరల్ బాండ్‌ల గురించి సమాచారాన్ని అందించడానికి ఐదు నెలల సమయం అవసరం లేదు కాబట్టి, జాప్యం సందేహాస్పదమేనని భాజపా ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ సంస్థలు సంస్థలపై ఒత్తిడి తేవడం ద్వారా సత్యాన్ని ఎలా దాచి పెడుతున్నారనే దానిపై దేశ ప్రజలకు మరింత అవగాహన పెరుగుతోందని ,ఈ కుట్రకు ప్రతిస్పందనగా జిల్లా నగర శ్రేణులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో నగర కాంగ్రెస్ కార్యనిర్వహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, జిల్లా ఐ.ఎన్.టి.యు.సి అద్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా సేవాదళ్ అద్యక్షులు ఎస్.డి గౌస్, జిల్లా మైనారిటీ ఓ .బి. సి కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు సయ్యద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మోక్కా శేఖర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, మద్దినేని రమేష్, మద్ది వీరారెడ్డి, సింగు రాజయ్య, పాకలపాటి శేషగిరి రావు, పల్లెబోయిన భారతి చంద్రం, నాగుల్ మీరా, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నరాల నరేష్, బాణాల లక్ష్మణ్, దేవత్ శంకర్ నాయక్, నాయకులు విప్లవ కుమార్,ఎం.డివై.పాషా,అబ్దుల్ రెహమాన్, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కామా అశోక్, భూక్యా బాలాజి నాయక్,మహమూద్,వాసిం, ముజాహిద్దీన్, తవిడబోయిన రవి, బోజెడ్ల సత్యనారాయన, నుకారపు వేంకటేశ్వర్లు, కొత్తపల్లి పుష్ప, ప్రభావతి రెడ్డి, జ్యోష్ణ, సుగుణ,సంపటం నరసింహారావు, నగేష్ , షఫీ, గడ్డం వెంకటయ్య, వెనిగండ్ల సత్యనారాయన, పాషా, కాళంగి కనకరాజు,తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్

**వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేయాలి**

**బిఆర్ఎస్ ఖమ్మం మాజీ మంత్రి పువ్వాడ**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** తెలంగాణ సాధించిన మొనగాడు కే. సి ఆర్ అని మాజీ మంత్రి పువ్వాడ పేర్కొన్నారు గురువారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వర్ రావు విజయాన్ని కాంక్షిస్తూ నగరంలోని వి.వి. సి కన్వెన్షన్ హల్ నందు ఏర్పాటు చేసిన విస్తృత సాయి సమావేశంలో పువ్వాడ మాట్లాడారు.గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలు కరెంటు, నీళ్ల కోసం ఆలోచన చేయలేదని కెసిఆర్ మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి నీళ్ళు అందించారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చారనివంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామన్న వాటిని అమలు చేయాలని డిమాండు చేశారు. ఇప్పటికే 90 రోజులైంది ఇంకో పది రోజుల్లో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రైతుబంధు గురించి ముగ్గురు మంత్రులు మూడు విధాలుగా మాట్లాడారనిమూడెకరాల దాటిన రైతులకు రైతుబంధు ఇప్పటికి ఇవ్వలేదని విమర్శించారు. 2014లో 7000 మెగావాట్ల విద్యుత్ ఉంటే కెసిఆర్ ముఖ్యమంత్రి తర్వాత 18వేల మెగావాట్ల విద్యుత్ అందిస్తున్నామని మా కార్యకర్తలను నిర్దాక్షణంగా అరెస్టులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మా పైన కోపంతో పరిపాలన మరచి వ్యక్తి గత ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కానీ రైతులు ఏం చేశారని ప్రశ్నించారు.విభిన్నమైన తీర్పులకు ఖమ్మం జిల్లా నిలయం. అది అనేక మార్లు రుజువైందని మా కార్యకర్తల పై దాడులు, ఒత్తిడిలను మానుకోవాలని హితవు పలికారు



# ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**గౌరవాధ్యక్షులుగా తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం, (సూర్య బ్యూరో) :** ఖమ్మంజిల్లా ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ 2024-2026కి గాను నూతన కమిటీ ఎన్నికైంది. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు, ముఖ్యసలహాదారులు ఎన్. విజయవర్మ ఆధ్వర్యంలో కమిటీని ఎంపిక చేశారు. ఈ కమిటీలో జిల్లా అధ్యక్షులుగా పి. పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులుగా డి. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా ఎన్. జీవనసాగర్, కోశాధికారిగా సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శిగా డి. చంటి, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఎస్.కె. రసూల్, జి.స్వామి, కార్యవర్గసభ్యులుగా ఎస్.కె. దస్తగిరి, సత్తిబాబు, బాబు, మధు, విజయ్, వీరా, సురేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి తరఫున అసోసియేషన్ అభివృద్ధికి సహాయసహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.

# విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవ సదస్సును నిర్వహించారు . ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య , ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ప్రభుత్వం పురుషులతో పాటుగా మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్ విజయలక్ష్మి మరియు డాక్టర్ యలమూడి కావ్యచంద్ , అఖిల కంటి ఆసుపత్రి డాక్టర్ సంధ్య మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత కొనసాగుతున్నదని ట్రోలింగ్ పేరుతో మహిళా వేధింపులు అధికమవుతున్నాయని ఆర్థిక అసమానతలు లేకుండా సమాన భాగస్వామ్యం కల్పించినప్పుడే మహిళా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు . మహిళలు చైతన్యవంతంగా ఆలోచించి సమాన అవకాశాల కోసం చట్టసభల ద్వారా కొట్లాడాలని అప్పుడు మాత్రమే మహిళా దినోత్సవానికి సార్ధకత ఉంటుందని అన్నారు . మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు . ఈ సదస్సులో సీనియర్ మహిళ పెన్షనర్ళ్ను సన్మానించారు . రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె అరుణ భాయ్ , శ్రీమతి లలిత తదితర సీనియర్ ఫ్యామిలీ పెన్షనర్ళ్ను సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాంబశివరావు , తాళ్లూరి వేణు , జనార్ధన్ , డీకే శర్మ , పట్టణ నాయకులు రాధాకృష్ణ , హనుమంతరావు , వెంకట్ నారాయణ , రమేష్ , బసవరావు , యు.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .



# పెనుబల్లి పిడర్ ఛానల్ క్లీన్

**ముమ్మరంగా ఉపాధి హామీ పనులు**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామ పరిధిలోని రాతోని చెరువు నుండి చిలికాని రాజబాబు తోట వరకు పీడర్ ఛానల్ కాలువలో గత మూడు సంవత్సరముల నుండి పేరుకుపోయిన పూడిక కంప మొక్కలను ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి హామీ కూలీలు తొలగించి శుభ్రం చేశారు. పెనుబల్లి గ్రామపంచాయతీ 150 మంది ఉపాధి కూలీలతో ఉదయం 7 గంటల నుండి 10.30 పనిచేసే కాలువని శుభ్రం చేయడంతో తద్వారా రైతుల పొలాలు పొలాలకు సాఫీగా నీరు సరఫరా జరిగి రైతులకు మేలు చేకూరనుంది. గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పనులకు ప్రోత్సహించి పనిచేయించడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా రైతులకు, స్థానిక ప్రజలకు మేలు చేకూర్చటంలో ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. ఉపాధి హామీ కూలీల వేతనాలను సరైన సమయంలోనే అందించాలని కోరుతున్నారు.

# దక్షిణ కాశీగా

## మధిర మృత్యుంజయ స్వామి దేవాలయం

**మృత్యుంజయ స్వామివారి కళ్యాణ మహోత్సవం**

**నేటినుండి ఐదు రోజులపాటు జరగనున్న మహాశివరాత్రి జాతర**




*మధిర :సూర్య (మేజర్ న్యూస్) :* ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో తెలంగాణ రాష్ట్ర చిన్న కాశీగా పేరుగాంచిన శ్రీ మృత్యుంజయ స్వామివారి దేవాలయంలో ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నేడు అనగా శుక్రవారం మహా శివరాత్రి జాతర ఐదు రోజులపాటు జరుగుతుంది. ఈ ఐదు రోజులపాటు నిత్యం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారు. ఇక్కడ స్వామి వారినిమృత్యుంజయునిగా కొలుస్తూ మధిర పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు స్వామి వారిని భక్తి శ్రద్ధలతో కొలవడం తరాల నుండి వస్తున్న ఆచారం.

### దేవాలయ విశిష్టత

ఇక్కడి దేవాలయంలో ఐదు ద్వారాలు కలిగి ఉండటం దేవాలయం యొక్క ప్రత్యేకత విశిష్టత. అంతేకాకుండా కాశీ తరహాలో దేవాలయానికి ఉత్తర దిక్కున వైకుంఠధామం, పడమటి దిక్కున తూర్పు ఉత్తర దిక్కు నుండి దక్షిణ దిక్కుగా ప్రవహించే వైరా నది, తూర్పు దిక్కున మధిర పట్టణం ఉండటం ఇక్కడి ప్రత్యేకత ప్రతి సంవత్సరం ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా మహాశివరాత్రి నాడు శివపార్వతుల కళ్యాణ మహెూత్సవ వేడుకలు నిర్వహించడం, మహా జాతర కార్యక్రమం నిర్వహిస్తారు శివపార్వతులకళ్యాణం వీక్షించేందుకు ఖమ్మం జిల్లా పరిసర జిల్లాల నుంచి ప్రజలు వేల సంఖ్యలో పాల్గొంటారు.




### కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు ..

అంతే కాకుండా కార్తీక మాసంలో స్వామివారి కి వేలాది మంది భక్తుల ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం,అయ్యప్ప మాలా దారుల సమక్షంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడం,ఆకాశ దీపాల కార్యక్రమం నిర్వాహణ ఈ దేవాలయానికి మరో ప్రత్యేకత.ఈ విధంగా మధిర పట్టణంలోని మృత్యుంజయ స్వామివారి దేవాలయంలో ప్రజలు నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ స్వామి వారి అనుగ్రహాన్ని పొందుతూ ఉంటారు.




### ఆలయ కమిటీ..

ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా మధిర శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయ ప్రాంగణమునందు పొట్టేలు పందాలు ఎడ్ల పందాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పందాలను ఆలయ కమిటీ నిర్వహిస్తూ ఉంటుంది. ఈ ఆలయానికి ప్రతి సంవత్సరం అధికారంలో ఉన్న స్థానిక నాయకులు ఒక కమిటీ ఏర్పాటు చేసి ఈ జాతర సందర్భంగా జరిగే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ కమిటీతోపాటు ఆలయ ఈవో పూజారి తదితరులు పాల్గొంటూ ఉంటారు



## శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా స్కూల్ చైర్ పర్సన్ నిశిత శర్మ హజరైయ్యారు.ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే, వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.




## అడిషనల్ డీసీపీలా అండ్ ఆర్డర్‌గా భాధ్యతలు స్వీకరించిన జి. ప్రసాద్ రావు

**ఖమ్మం సూర్య బ్యూరో :** అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ గా భాధ్యతలు స్వీకరించిన జి. ప్రసాద్ రావు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల ప్రభుత్వం జారీ బదిలీల నేపథ్యంలో రచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్ బి నగర్ యస్ ఓ టి అడిషనల్ డీసీపీగా పనిచేసి ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం భాధ్యతలు స్వీకరించారు.



## తీర్థాల జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం సూర్య బ్యూరో :** మహా శివరాత్రి సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిర్వహుకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఏస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్, రూరల్ సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంటు స్థానం ఆదివాసీలకే కేటాయించాలి.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మహబూబాబాద్ పార్లమెంటు స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసీలకే కేటాయించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) పోలిట్ బ్యూరో సభ్యులు కోడెం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని యాపలగడ్డ గ్రామంలోని పగిడిద్దరాజు జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో భద్రాచలం పార్లమెంటు స్థానం ఉన్నప్పుడు ఆదివాసి అభ్యర్థులకు సరైన స్థానం దక్కేదని దాన్ని మహబూబాబాద్ పార్లమెంటు స్థానం పరిధిలోకి మార్చిన తరువాత జనాభా ప్రాతిపదికన ఎక్కువగా ఉన్న ఆదివాసీలకు ప్రాధాన్యం ఇవ్వకుండా తక్కువ జనాభా కలిగిన లంబాడి సామాజిక వర్గ అభ్యర్థులకు కేటాయించడం సరైనది కాదని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ శాసనసభ్యులు సభ్యుడు చందా లింగయ్య కు కేటాయించాలని కోరారు. మహబూబాద్ పార్లమెంట్ స్థానం ఆదివాసీలకు కాకుండా ఇతరులకు ఏ పార్టీ కేటాయించిన వారికి సహకరించేదే లేదని తేల్చి చెప్పారు. ఈనెల 11వ తారీఖున హైదరాబాదులోని టీపీసీసీ కార్యాలయానికి వెళ్లి మహబూబాబాద్ పార్లమెంటు స్థానాన్ని ఆదివాసీలకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విన్నవించే కార్యక్రమాన్ని తలపెట్టామని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తి రాజు, వజ్జ నరసింహారావు, చందా నాగేశ్వరరావు, గొంది రాంగోపాల్, ఈసం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతి యువకులకు శిక్షణతరగతులు





భద్రాచలం, సూర్య(మేజర్న్యూస్) – ప్రభుత్వ ప్రైవేటు రంగాలలోఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకున్న గిరిజన యువతి, యువకులకు గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కల్పించాలని ప్రాజెక్టు అధికారి ఏపీఓ దేవిద్రాజు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రవేట్ రంగ సంస్థలలో ఉద్యోగాలకు ప్రణాళిక ప్రకారము శిక్షణ పొంది, ఉద్యోగాలు సాధించి జీవనోపాధి పెంపొందించుకోవాలని యువతీ, యువకులకు ఆయన సూచించారు. గురువారం గిరిజన భవనంలో నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులకు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు కల్పించే అవగాహన సదస్సుకు ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఆదేశానుసారం ఆయన పాల్గొని గిరిజన యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పై చదువులు చదవలేక తాము చదివిన చదువుకు తగ్గ ఉద్యోగ అవకాశాల కొరకు దరఖాస్తు చేసుకున్న గిరిజన యువతీ, యువకులు రైల్వే అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాలకు ఆన్లైన్ శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఐటీడీఏ వై టి సి ద్వారా గిరిజన యువతి, యువకులకు వివిధ ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించుట కొరకు అనేక రకాల శిక్షణలు ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కనుక యువత అ వకాశాన్ని సద్వినియోగం చేసుకొని శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని ఆయన తెలిపారు. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ కు సంబంధించిన ఉద్యోగాల కొరకు రైల్వే స్టేషన్ మాస్టర్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సంబంధించిన ఉద్యోగాలకు కోటేశ్వరరావు, రాజారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యా అర్హతలు, వయోపరిమితి, పరీక్ష విధానము, దేహ దారూఢ్య పరీక్షలు, మెడికల్ టెస్ట్ లు, ఎస్ టి అభ్యర్థులకు వయో పరిమితీ సడలింపు, ప్రణాళిక, పరీక్ష సిలబస్ లపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం జేడీఎం మాట్లాడుతూ నిరుద్యోగ గిరిజన యువత వాట్సాప్, టెలిగ్రామ్, ద్వారా అందించే స్టడీ మెటీరియల్, మోడల్ టెస్ట్, అప్డేట్స్ని ఎప్పటికప్పుడు యువతీ, యువకులు ఫాలో అవ్వాలని ఆయన అన్నారు. ఈ జాబ్ మేళాకు దాదాపు 200 మంది గిరిజన యువతి యువకులు హాజరయ్యారని, వీరిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మాస్టర్ కోటేశ్వరరావు, ఏ ఏ ఓ పోలీస్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ రాజారావు, జేడీఎం హరికృష్ణ, సిబ్బంది సమ్మయ్య, ప్రియాంక, సాయిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధికి సమయం వచ్చింది

**– మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు.**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– పదేళ్లు బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి భద్రాచలం ప్రాంత ప్రజలను మాటల గారడీతో మాయ చేసి మోసం చేసి భద్రాచల ప్రాంతాన్ని అభివృద్ధికి దూరం చేసిన టిఆర్ఎస్ నాయకులకు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపేందుకు ఈనెల 11న అతిరథ మహారాజులు భద్రాచలం రానున్నార మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు అన్నారు. మువ్వన్నెల జెండాతో భద్రాచలం ప్రాంత ప్రజల బతుకులు భవిష్యత్తు మారబోతుందని చెప్పడానికి సందేహమే లేదని , ప్రజలు చూపిన ప్రేమకు కట్టుబడి ప్రాంతానికి వస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలన్నీ ఒకటొకటిగా నెరవేరుస్తూ పేద ప్రజల పండగై మన ముంగిట కోస్తున్నారని, నిరంకుశ దొర పాలనకు చరమగీతం పాడినోళ్ళు ఇచ్చిన హామీలన్నీ మూటకట్టి మనకోసం తెస్తున్నారన్నారు. భద్రాచల అభివృద్ధికి బాటలేసేందుకు భద్రాచలం విచ్చేస్తున్న ప్రజా నేత పేద ప్రజల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నవయుగ అంబేద్కర్ ప్రజల మనిషి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, చిరునవ్వుల స్నేహశీలి, ప్రజల మనసులో పేరు ఉన్న పెద్దమనిషి జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి హృదయపూర్వక అభినందనలతో భద్రాచల ప్రజల తరఫున తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## మహాశివరాత్రికి 'మోతేగడ్డ' ముస్తాబు ప్రారంభమైన మహాశివరాత్రి జాతర మహోత్సవాలు



బూర్గంపహాడ్ సూర్య( మేజర్ న్యూస్) – బూర్గంపహాడ్ మండలంలోని మోతే పట్టీనగర్ గ్రామంలో పవిత్ర గోదావరి నదీతీరాన మోతేగడ్డ శ్రీభద్రకాళీ సమేత వీరభద్రుని ఆలయం మహాశివరాత్రి వేడుకలకు సిద్ధమైంది. గురువారం నుంచి జాతర మహోత్సవాలు ప్రారంభం కాగా 12వ తేదీవరకు జరుగుతాయి. శు క్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలతో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి తిరుకల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మోతేగడ్డ శివాలయంగా పేరున్న ఈ ఆలయాన్ని కాకతీయుల కాలంలో శివభక్తులైన కాకతీయ ప్రభువులు సుమారు 600 ఏళ్ల క్రితమే నిర్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. గిరిజనులకే అల్లుడిగా పిలవబడే వీరభద్రుని ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఇక్కడ జరిగే స్వామివారి కల్యాణం పూర్తిగా గిరిజన సాంప్రదాయంలోనే నిర్వహిస్తారు. కల్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు చత్తీస్గఢ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుంచి భారీగా భక్తులు తరలిరానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతరలో భాగంగా ఉదయం 8 గంటలకు చింతలగూడెం నుంచి శ్రీవీరభద్రస్వామి వారిని గుట్టకు చేర్చి స్వామివారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం, నివేదన, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. పావన గోదావరి నదీతీరంలో ఆలయం కొలువై ఉండటంతో గోదావరిలో అవతలి ఒడ్డున ఉన్న ఆలయంలోని వీరభద్రుడిని దర్శించుకునేందుకు భక్తులు తరలిరాగా ఈవో సుదర్శన్ ఆధ్వర్యంలో వారికి సౌకర్యాలను కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## మోతే ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



బూర్గం పహాడ్ సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని మోతే పట్టీనగర్ నదీతీరంలో కొలువైన శ్రీమోతే వీరభద్రస్వామి ఆలయ నూతన కమిటీని ఎన్నుకోగా గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో ఆలయ నూతన కమిటీ ఎన్నికతో పాటు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం నుంచి ప్రారంభమైన జాతర మహోత్సవాల్లో భాగంగా ఈ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో గుదే కృష్ణ, వేటకాని చిట్టిబాబు, కొండా రాములు, దనుగురి నాగేశ్వరరావు, వేటకాని గ్యానవతి, తోట కృష్ణ, వేటకాని ప్రవీణ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, నాయకులు ఇంగువ రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నామా నాగేశ్వరరావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొట్టి

లక్ష్మీదేవిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) – ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రెండోసారి కూడా నామ నాగేశ్వరరావును అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించిన తర్వాత నామ నాగేశ్వరరావును లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి కూడా నామ గెలుపు తథ్యమని కాంగ్రెస్ పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు తనదైన శైలిలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల శ్రీనివాస(కే కే), పోస్ట్ ఆఫీస్ వాసు, మున్న, ఈశ్వర్, బుడ్డి తదీతరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ని ఓడించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం



**–సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాద బీజేపీని ఓడించడమే కమ్యూనిస్టులు కర్తవ్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. సిపిఎం పట్టణ స్థాయి జనులపాలి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తూ వారి ప్రయోజనాల కోసం పనిచేస్తుందని విమర్శించారు. మతం పేరుతో దేశ ప్రజలను విభజించి రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూస్తుందన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో కార్పొరేట్ శక్తుల నుండి వేల కోట్ల రూపాయలు లంచంగా తీసుకొని వారి ప్రయోజనాల కోసమే బిజెపి పని చేస్తుందని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ఈ దేశాన్ని పట్టిపీడిస్తున్న భూతం బిజెపి అని అన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రాముడు సెంటిమెంటును ప్రజలు ముందు ఉంచి ఓట్లు దండుకోవటం బిజెపికి పరిపాటి అయింది అని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ద్వారానే ఈ దేశాన్ని రక్షించుకోగలమని అందుకు సిపిఎం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి ,బండారు శరత్ బాబు ,వై వెంకట రామారావు, లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి జీవనజ్యోతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం మహిళ సాధికారత విభాగం వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె .సూరి రెడ్డి ముఖ్య అతిథిగా, పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ పి విజయలక్ష్మి , సఖి అడ్మినిస్ట్రేటర్ శుభశ్రీ అతిథులుగా విచ్చేసారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ్ళ సాధికారత దిశగా తమ సందేశాన్ని డిగ్రీ మహిళ విద్యార్థులకు అందజేసారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కే జాన్ మిల్టన్, ఉప ప్రధానాచార్యులు డి భద్రయ్య, మహిళా సాధికారికత కోఆర్డినేటర్ డాక్టర్ వి.రాఘుసుమ, మహిళా అధ్యాపకులు డాక్టర్ ఎన్.నాగ సమీరా, ఎన్.హిమజ, రేవతి అధ్యాపకులు, డాక్టర్ ఎస్.నరేందర్ రెడ్డి, డాక్టర్ డి.వీరన్న, వి.కామేశ్వరరావు ,భవాని, భార్గవి, పావని, పూర్ణిమ , కృష్ణవేణి, కల్పన , సునీత, నవీన, భారతి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ లో ఓటర్ నమోదు సద్వినియోగం పై అవగాహన సదస్సు.






పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేటిపిఎస్ 5,6 స్టేజెస్ లో జనరల్ మేనేజర్ డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ సెంటర్ వారి సౌజన్యంతో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ నమోదు మరియు సద్వినియోగం" ఆనే అంశంపై అవగాహనా సదస్సు ను నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా ఎస్విఈఈపి నోడల్ ఆఫీసర్ ,జిల్లాపరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసూన రాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పటిష్ట మైన పార్లమెంటరీ వ్యవస్థ నిర్మించ బడాలంటే భారత దేశంలోని 18 సం. నిండిన ప్రతి పౌరుడూ ఓటర్ నమోదు చేయించుకొని సద్వినియోగ పరచుకొని మంచి నాయకులను ఎన్నుకో వాలన్నారు. అలాగే ప్రస్తుతం జరుగ బోతున్న లోక్ సభ ఎన్నికలలో ప్రతి పౌరుడూ పాల్గొని వోటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయటం జరిగినది. అదేవిధంగా ముఖ్య అథిదిగా విచ్చేసిన చీఫ్ ఇంజనీర్– కేటిపిఎస్ 5, 6 దశలు ఎం.ప్రభాకర రావు, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ సెంటర్ జనరల్ మేనేజర్ జి.తిరుపతయ్య , కొత్తగూడెం ఆర్డిఓ డి.మధు, ఎంఆర్ఓ లు జి.వివేక్, డి.పుల్లయ్య, పాల్వంచ మున్సిపల్ కమీషనర్ స్వామి, జిల్లా కార్మిక సంక్షేమ అధికారి షర్ఫుద్దీన్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ పృధ్వీ పాల్గొని ప్రసంగించి వోటు యొక్క ప్రాధాన్యతను వివరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ –5, 6 దశల ఎస్ ఈ ,అడ్మినిస్ట్రేషన్ వి.వెంకటేశ్వర్లు , సంక్షేమ అధికారి భాగం. రాధా కృష్ణ , కేటిపిఎస్ –5, 6 దశల కు సంభందించి వివిద శాఖల అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు, వివిధ సంఘాల, అసోసియేషన్ ల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగినది.


# గృహాజ్యోతి, గృహలక్ష్మి పథకాలలో అర్హులు కానీ లబ్దిదారులను తిరిగి విచారణ చేయించి గుర్తించాలి

**–డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– గృహాజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు, గృహలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్ మంజూరులో సాంకేతిక లోపంతో కొంతమందిని అనర్హులుగా గుర్తించారని, అట్టి వారిని తిరిగి దరఖాస్తు చేసుకొనేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు కోరారు. గురువారం పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు కేంద్రాన్ని కొత్వాల పరిశీలించారు. మండల పరిషత్ అధికారి విజయభాస్కర్ రెడ్డి తోపాటు సిబ్బంది తో చర్చించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రజాపాలన సభలలో ప్రజలు దరఖాస్తులు ఇచ్చారని, కొంతమందికి తెలియక పోవడం వలన, సాంకేతిక లోపాలతో, అసంపూర్తిగా దరఖాస్తులు పెట్టారన్నారు. అట్టివారికి పథకం అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. వారి వద్ద నుండి సంపూర్ణమైన వ్యక్తిగత విషయాలను తీసుకొని వారికీ పథకాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు చౌగాని పాపారావు, భూక్యా కిషన్, ఎంపీటీసీ భూక్యా శంకర్, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, వజ్జల రాము, తెల్లం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ఆదివాసీ సంఘాల పేరిట వెలసిన వాల్ పోస్టర్లు.




ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య ఆదివాసి సంఘం పేరిట ఆళ్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం, వెంకటాపురం, సంధి బంధం తదితర గ్రామాల్లో పోస్టర్లు కరపత్రాలు వెలిశాయి. ప్రజాస్వామ్యం ఆదివాసి సంఘం పేరిట వెలసిన పోస్టర్లు కరపత్రాలలో ఈ విధంగా రాసి ఉంది మావోయిస్టు దళంలో మహిళలు అనేక బాధలు అనుభవిస్తున్నారని అలాగే మావోయిస్టు దళంలో మహిళలు లింగ వివక్షకు గురవుతున్నారని, అత్యాచారాల కు వ్యతిరేకంగా పోరాడుదామని దళంలో మహిళలతో వంట పని బ్యాగులు మోపిస్తూ నాయకుల వ్యక్తిగత పనులకు బానిసలుగా చూసే పద్ధతి నుండి విముక్తికై పోరాడుదాం అని, అలాగే విద్యా ఉద్యోగ వ్యాపార అవకాశాలను వాడుకొని ప్రగతిని సాధిద్దామని అలాగే మహిళా రిజర్వేషన్ ఉపయోగించుకుని మహిళలు స్వయం పాలకులుగా మారాలి అంటూ ప్రజాస్వామ్య ఆదివాసి సంఘం పేరిట కరపత్రాలు ముద్రించి గ్రామాలలో అంటించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు వెలవడం తొలిసారి కావడంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు.

# స్త్రీ శక్తి భవన్‌లో మహిళా దినత్సవ వేడుకలు



అశ్వారావుపేట టౌన్, (మేజర్‌న్యూస్)-అశ్వారావుపేట స్త్రీశక్తి భవన్ స్వయం సహాయక కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపిఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు.మహిళలకు ముగ్గులు పోటీలు, కబడ్డీ, కుర్చీల ఆటల పోటీలు నిర్వహించారు.మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో మనం ముందుండాలని సూచించారు.ఒత్తిడి నుంచి బయటకు రావడానికి ఇలాంటి ఆటల పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసిలు అపర్ణ, అస్మాత్, సుమిత్ర, విఓఏలు శివకుమారి, కృష్ణ కుమారి, వెంకటరమణ, బుజ్జి, మంగ, బేబీ గ్రామ సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# జెవిఆర్ ట్రస్ట్ ద్వారా రైతులకు మోటర్లు పంపిణీ

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-గిరిజన రైతులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా,వారి కుమారుడు జలగం ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ మోటార్లు, పంపుసెట్లు, స్టార్టర్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండలంలోని నారాయణపురం పంచాయతీ, నెమలిపేట గ్రామంలో జెవిఆర్ ట్రస్ట్ ద్వారా మాజీ మంత్రి జలగం ప్రసాద్ గిరిజన రైతులకు ఉపయోగ పడే విధంగా మోటర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ మాట్లాడుతూ మాజీ సిఎం స్వర్గీయ జలగం వెంగళరావుని స్మరించుకుంటూ వారి పేరు మీద జేవిఆర్ ట్రస్ట్ ను స్థాపించి ఎందరో పేద గిరిజనులకు వారి వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా బోర్లు ఉచితంగా వేపించడమే కాకుండా, మోటారు దగ్గర నుంచి స్టార్టర్ వరకు ఆ బోరు నుంచి నీరు బయటకు వచ్చేంతవరకు, ఎంతటి ఖర్చునైనా భరిస్తూ పేదవారికి సహాయం చేస్తున్నటువంటి జలగం ప్రసాద్ బాబుని, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. ట్రస్ట్ ద్వారా ఎందరికో స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు చేపడుతున్నందుకు ప్రసాదు బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, రెవెన్యూ, ఫారెస్ట్, ఎలక్ట్రికల్, మరియు వివిధ శాఖల మండల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గిరిజన రైతులు, చుట్టుపక్కల గ్రామస్తులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థిక, రాజకీయంగా ఎదగాలి - జడ్పీటీసీ శ్రీలత



బూర్గంపహాడ్, సూర్య (మేజర్ న్యూస్) - మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. మండల కేంద్రమైన బూర్గంపహాడ్ పంచాయతీ కార్యాలయం వద్ద ఈవో సమ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. తొలుత కేక్ కట్ చేసి మహిళలనుద్దేశించి మాట్లాడారు. గతంలో మహిళలు చదువుకు దూరంగా ఉండేవారని, కాలం మారినకొద్దీ పురుషులతో సమానంగా పోటీపడి ప్రతి రంగంలో రాణిస్తున్నారన్నారు. మహిళలు అన్నిరంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిరిపురం స్వప్న, ఆశా కార్యకర్తలు, పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ సహేరా బేగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపాలిటీ 25వ వార్డులో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కౌన్సిలర్ సహేరా బేగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మహిళలు విద్యకు ప్రాధాన్యత ఇచ్చి భవిష్యత్తులో మగ వారితో సమానంగా తమ హక్కులు పొందాలని సూచించారు.మహిళ లేనిదే సమాజం లేదని, అక్కగా చెల్లిగా,తల్లిగా,ఆలిగా కూతురుగా అన్ని సంబంధాలను, తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి సమాజంలో సగభాగం అయ్యిందని కొనియాడారు.ఈ సందర్భంగా వార్డులో పని చేసే అంగన్వాడీ టీచర్లను,ఆశా వర్కర్ ని, శానిటేశన్ సిబ్బందిని, ఆర్ పిని, తోటి మహిళలను సత్కరించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆర్ పి రాజ కుమారి, ఓబి సరోజ, అనుష,ఆశా వర్కర్ సుశీల, శానిటేషన్ వర్కర్ సులోచన, అంగన్వాడీ టీచర్లు పద్మ, కుమారి, శైలజ, స్థానిక తోటి మహిళలు రమ,విజయ లక్ష్మి, జరీన,కృష్ణవేణి,విమల,తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ ఆదర్శ రైతుగా ఎంపికైన మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - కృషి విజ్ఞాన కేంద్రం నుండి ఉత్తమ ఆదర్శ రైతుగా ఆళ్లపల్లి మండలం రాయపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు ఎంపికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం సదస్సులో జిల్లా వారిగా ప్రకృతి వ్యవసాయం సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయడంలో ఉత్తమ రైతుల ఎంపికలలో భాగంగా ఆళ్లపల్లి మండలం నుండి పెండకట్ల పాపారావు ని ఉత్తమ ఆదర్శ రైతుగా ఎంపిక చేయడం జరిగింది. ఈసందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతులమీదుగా మెమొంటో అందజేసి పట్టు శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెండకట్ల పాపారావు మాట్లాడుతూ ఉత్తమ ఆదర్శ రైతు గా ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృషి విజ్ఞాన కేంద్రం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన కరపత్రాలు




అశ్వాపురం,సూర్య (మేజర్‌న్యూస్ )- మండలంలోని అశ్వాపురం, మిట్టగూడెం, పాములపల్లి, జగ్గారం తదితర గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన కరపత్రాలు కలకలం రేపుతున్నాయి. మావోయిస్టులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ఆదివాసీ సంఘం పేరిట కరపత్రాలు వెలిశాయి. మావోయిస్టు దళం చెర నుండి మహిళల విముక్తికై పోరాడుదాం . మావోయిస్టు దళంలో మహిళలపై లింగ వివక్షకు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం దళంలో మహిళలతో వంటపని బ్యాగులు మోత నాయకుల వ్యక్తిగత పనులకి బానిసలుగా చూచే పద్ధతి నుండి విముక్తికై పోరాడుదాం మహిళా రిజర్వేషన్ ఉపయోగించుకుని మనమే పాలకులుగా మారుదాం మాయదారి మావోయిస్టులను తరిమికొడదాం! ఆదివాసి మహిళాభివృద్ధికి తోడ్పడదాం !! అంటూ కరపత్రాల్లో పేర్కొన్నారు.

# దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) - మండలం తిరుమలగూడెం తండా గ్రామంలో కలెటి బజారు దశదిన కర్మలకు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గొందిగూడెం గ్రామంలో పాయం ధర్మయ్య దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



# పాల్వంచ ఏజెన్సీ గ్రామాలకు సకల సౌకర్యాలు కల్పించేవరకు విశ్రమించను.

**–రూ 3. కోట్లతో ఐ లెవెల్ వంతెన బీటీ రోడ్ నిర్మాణం**

**–కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు.**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– అత్యంత వేగవంతంగా నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పాల్వంచ మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన చంద్రాల గూడెం పంచాయతీ వంతెన. బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అనతికాలంలోనే పల్లె పల్లెకు రహదారుల సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక రచించామని అన్నారు. తనపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ఏజెన్సీ ప్రజల సకల సౌకర్యాలు కల్పించేంతవరకు విశ్రమించను హామీ ఇచ్చారు. పదికాలాలపాటు అభివృద్ధిపనులు నిలిచి ఉండేలా చేపట్టాలని, నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత లోపించినా ఉపేక్షించేదిలేదని అధికారులు తరచుగా పనులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.గతం కంటే మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని అన్నారు. అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నామని, మరింత అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి, వార్డుకు కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జెడ్పీటీసీ బరిపాటి వాసు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు. ముత్యాల విశ్వనాథం.ఐటీడీఏ. ఈ ఈ, ఎంపీ .నారాయణ వివద డిపార్ట్మెంట్ అధికారులు రూరల్ ఎస్ఐ బి శ్రీనివాసరావు. నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు.విశ్వేశ్వరరావు వైయస్ గిరి.జకరయ్య లాల్ బాషా వేములపల్లి శ్రీనివాసు మన్యం వెంకన్న కోటి నాగేశ్వరరావు సురేష, దారా శ్రీను కంరం శేఖర్.లక్ష్మీపతి, రాందాస్, నారాయణ, మాజీ సర్పంచులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మహాశివరాత్రి జాగరణ సాంస్కృతిక వేడుకలు.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో మొదటిసారిగా ఇల్లెందు నియోజకవర్గ శివ జాగరణ భక్తులకు శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో మహాశివరాత్రి జాగరణ సందర్భంగా సాంస్కృతిక వేడుకలను నిర్వహించనున్నారు. ఈ వేడుకలలో ఉభయ రాష్ట్రంలోనే పేరు పొందిన జబర్దస్త్ టీం గల్లీ బాయ్స్ గా పేరు పడ్డ సద్దాం,బాస్కర్, పులి సందీప్, మిమిక్రీ, డి, డాన్స్ కళాకారులచే తదితర సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి నియోజకవర్గ పట్టణ ప్రజలు పరమశివుని అనుగ్రహం పొందాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు.

## ధైర్యాన్ని విడవకండి పుస్తకాన్ని పంపిణీ చేసినసతీష్ ఖండేల్వాల్.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రీ పరివార్ యగ్ నిర్మాణ్ మిషన్ ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు సుభాష్ నగర్ లోని శ్రీ సరస్వతి విద్యాలయంలో మహిళా టీచర్లకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా ధైర్యం విడవకండి గ్రంథాన్ని శ్రీమాతా వైష్ణవి దుర్గాదేవి పురాతన నాణెమును బహుకరించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు విద్య ను బోధించడం తో పాటు సైనికునిరాలుగా, న్యాయవాదిగా,సైంటిస్టుగా, రాజకీయ నాయకురాలుగా సమాజంలో మరెన్నో ఉన్నత స్థాయిలో ఆదర్శ మహిళలుగాఉండేటట్లు బోధించాలన్నారు. ఈ విధంగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుయులకు నిరంతరము విద్యార్థులు రుణపడి ఉండాల్సిందేనని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు వారం రోజులపాటు ప్రతి పాఠశాలలోనే కాక ప్రతి కార్యాలయాలలో మహిళలకు శుభాకాంక్షలు తెలిపి ధైర్యం విడవకండి గ్రంథాన్ని బహుకరిస్తామని డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ అన్నారు. అదే క్రమంలో ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న కు వారి సిబ్బందికి కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ధైర్యం విడవకండి గ్రంథాన్ని, శ్రీమాతా వైష్ణవిదుర్గా పురాతన నానేమును అందజేశానన్నారు.

## మహిళల హక్కులను హరిస్తున్న బిజెపి పాలకులకు వ్యతిరేకంగా పోరాడుదాం

**– పిఓడబ్ల్యూ రాష్ట్ర నేత బయ్యు శారద.**

ఇల్లందుటౌన్,సూర్య( మేజర్ న్యూస్) – మహిళల హక్కులను హరిస్తున్న బిజెపి పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలని పిఓడబ్ల్యు రాష్ట్ర నేత భయ్యా శారద అన్నారు.114వ అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా గురువారం ఇల్లందులో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్ రేల్ల నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భయ్యా శారద మాట్లాడుతూ దేశంలో స్త్రీలపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయని, ఈ దాడులకు బిజెపి ప్రభుత్వం అండగా ఉంటుందని, మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలుచేస్తున్నదని విమర్శించారు. మణిపూర్ అనాగరిక దాడుల నుండి బిల్కిస్ భాను,రేజ్లర్లపై లైంగిక దాడులు,కథువాలో ముస్లిం మైనర్ బాలికను గర్భగుడిలోఅత్యా చారం చేసి చంపిన ఘటనలు,ఉత్తర ప్రదేశ్ హద్రాస్ లో దళిత బాలికపై లైంగిక దాడి హత్య,గుజరాత్ లో మహిళలపై జరుగుతున్న దాడులుమోడి ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని చెప్పడానికి నిదర్శనమన్నారు. బిజెపి,ఆర్ఎస్ఎస్,బజరంగ్ దళ్,సంగ్ పరివార్ శక్తులు హిందుత్వ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రేల్ల నాగలక్ష్మి , మోకాళ్ల సుగుణ, రాధ, శాహిని,శిరీష, అనసూర్యలు పాల్గొన్నారు.



## మహిళల హక్కుల్ని కాలరస్తున్న బీజేపీ, మిత్రపక్షాలకు వ్యతిరేకంగా పోరాడుదాం



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ప్రగతి శీల మహిళ సంఘం జాతీయ కమిటి పిలుపులో భాగంగా మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రం లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు నోముల కళావతి, జిల్లా నాయకురాలు చింత లాలమ్మ, మండల అధ్యక్షురాలు భూక్య చిన్ని లు మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 ప్రకటించి నేటికీ 114 సంవత్సరాలు అయిందని తమ పై సాగుతున్న శ్రమ దోపిడీ కి వ్యతిరేకంగా, మెరుగైన పరిస్థితుల కోసం, కనీస సౌకర్యాల కోసం, మీటింగ్ పెట్టుకునే హక్కు కోసం, పురుషుల తో సమానం యూనియన్లో తమకి కూడా భాగస్వామ్యం కల్పించాలని, ఓటు హక్కు కావాలని నినదిస్తూ మహిళా కార్మికులు మహత్తర పోరాటాలు చేశారని అన్నారు. అంతే కాకుండా అంతర్జాతీయ మహిళా దినం అంటే సంబరాలు, ఉత్సవాలు జరుపుకోవడం కాదు ముగ్గుల పోటీలు నిర్ణయించుకోవడం అంత కంటే కాదు, మార్చి 8 అంటే మహిళల ధిక్కారపతాకం అని అన్నారు .ఈ కార్యక్రమం లో సిపిఐఎంఎల్ న్యూడేమెక్రసి సబ్ డివిజన్ నాయకులు భూక్య. హర్జ్యు, పి ఓ డబ్ల్యు మండల నాయకురాలు కమల,బుజ్జీ, లక్ష్మీ, సరోజ, రాజేశ్వరి, కుమారి తదితరులు పాల్గోన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక విభాగము కన్వీనర్ బి.సరిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ కళాశాలలో లింగ బేధము లేకుండా విద్యార్థులందరి ఆకాంక్షలను పెంపొందించడం, మద్దతుని ఇవ్వడము మా బాధ్యతని, ప్రతి ఒక్క విద్యార్థిని తమ ఆకాంక్షలకనుగుణంగా నేటి సమాజంలో ముందుకు పోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రామచంద్ర మిషన్ ఆర్ట్ ఫుల్ నెస్,డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ మాధురి, ప్రముఖ తెలుగు రచయిత చాగంటి కృష్ణమూర్తి పాల్గొన్నారు. మాజీ ఐ.క్యు ఎ.సి కోఆర్డినేటర్ ఇంద్రాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ బాటని తమ సొంత ఖర్చులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారందరికీ ఫైల్లు, సర్టిఫికెట్లు అందజేశారు. కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వ, ముగ్గుల పోటీలను నిర్వహించి, ప్రధమ, ద్వితీయ, బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగము కోఆర్డినేటర్ బి.సరిత, వైస్ ప్రిన్సిపల్ బిందుశ్రీ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోడేటి రాజు, బి.చెంచు రత్నయ్య, చేకూరి రమేష్, సురేంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# తునికాకు టెండర్లు వెంటనే పిలవాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–తునికాకు సేకరణ టెండర్లు వెంటనే పిలవాల ని,ప్రూనింగ్ పనులు చేపట్టాలని, కట్ట కు రూ 5లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపకుల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు గురువారం ఇల్లందు ఫారెస్ట్ అధికారికి వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత గిరిజన, గిరిజనేతర పేదలకు రెండవ పంట గా తునికాకు సేకరణ ఉందని గిరిజనుల జీవనాదారం పై దెబ్బ కొడితే ఉద్యమం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 194 తునికాకు యూనిట్లకు టెండర్లు పిలవాల్సి ఉండగా కేవలం 26 యూనిట్లకే టెండర్లు ఖరారు చేయడం వల్ల 168 యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు, ప్రభుత్వం సకాలంలో టెండర్లు పిలిచి, ప్రూనింగ్ పనులు ప్రారంభిస్తేనే ఆకు ఎక్కువ నాణ్యత ఉంటుందన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఆదివాసీలు,గిరిజనులు,పేదలకు తునికాకు సేకరణ రెండవ పంటగా ఉపాధిని కల్పిస్తున్నదని అన్నారు,ప్రతిఏటా డిసెంబర్, జనవరి నుంచే సేకరణ ప్రక్రియకు సంబంధించిన పనులను అటవీశాఖ మొదలు పెట్టేది.ఈ ఏడాది మాత్రం ఆ ప్రక్రియ నత్తనడకను తలపిస్తున్నదన్నారు. ఇప్పటిదాకా టెండర్ల ప్రక్రియనే పూర్తవ్వలేదని, రాష్ట్రంలో 194 తునికాకు సేకరణ యూనిట్లు ఉంటే ఇప్పటి వరకు కేవలం 26 యూనిట్లకే టెండర్లు పూర్తిచేయడంసమంజసం కాదన్నారు. ప్రతి ఏటా భద్రాద్రి కొత్తగూడెం జోన్ లో భద్రాచలం,పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట, కొత్తగూడెం నియోజక వర్గాల పరిదిలో తునికాకు సేకరణ పై ఆధారపడి ప్రత్యక్షంగా లక్షకుపైగా ఆదివాసీలు, గిరిజనులు,గిరిజనేతర పేదలు లబ్ది పొందుతున్నారని, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తున్నదని తెలిపారు.సకాలంలో కొమ్మకొట్టుడు పనులు పూర్తి కాకుంటే పెద్ద ఎత్తున ఉపాధిని కార్మికులు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని, తునికాకు సేకరణపై ఆధారపడి రాష్ట్రంలో ఐదు లక్షలకు పైగా కుటుంబాలు లబ్ది పొందుతున్న పరిస్థితుల్లో అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం పనికిరాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,ఆటవీశాఖ చొరవ చూపి తునికాకు సేకరణ కూలీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు,రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోతే సీజన్‌లో జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు ఉద్రృతం చేస్తామని హెచ్చరించారు.

# ఈనెల 10న గురుకులం ఫైనల్ స్క్రీనింగ్ టెస్ట్



–గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ ఎం దేవదాస్.

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) – గురుకులం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ కళాశాలలో (సిఓఈ ) ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కొరకు ఫైనల్ స్క్రీనింగ్ టెస్ట్ ఈనెల 10న భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో జరుగుతుందని భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ ఎం దేవదాసు ఒక ప్రకటనలో తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ 1 లో అర్హత సాధించిన వారు తమ హాల్ టికెట్, అడ్రస్ ప్రూఫులలో ఏదైనా ఒకటి తీసుకొని పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని ఈ పరీక్షకు ముందుగానే గంట ముందు హాజరుకావాలని తెలిపారు. హాల్ టికెట్లు ఇప్పటివరకు డౌన్లోడ్ చేసుకోని విద్యార్థులు వెంటనే డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

# మహిళా సంక్షేమానికి పోలీస్‌శాఖ అధిక ప్రాధాన్యత

**– జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – మహిళల రక్షణ కోసం, వారి హక్కులను కాపాడటం కోసం, మహిళల గౌరవ, ప్రతిష్టలకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా మహిళలకు, పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ, వివిధ రంగాల్లో రానిస్తున్న మహిళలకు జిల్లా పోలీస్ శాఖ తరపున గురువారం జిల్లా ఎస్పీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ సమానత్వం, సమాజంలో మహిళల పాత్ర, మహిళలపై వేధింపులు, మహిళలకు సమాన హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం లాగానే 2024 సంవత్సరం మార్చి 8. తేదీన "ఇన్‌స్పైర్ ఇన్‌క్లూషన్" పేరున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయాలలో మహిళలకు కల్పించిన స్థానాన్ని బట్టి సమాజం యొక్క ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు, ధర్మబద్ధమైన సమానత్వానికి, ప్రగతికి, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాయని తెలిపారు. పోలీసు ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళల సమస్యలు వినడానికి మహిళా కానిస్టేబుల్ నియామకం, పోలీస్ స్టేషన్లో మహిళలకు ప్రత్యేక మౌలిక సదుపాయాలు కల్పించడం,మహిళల రక్షణ కోసం మహిళా పోలీస్ స్టేషన్లు, ష్ టీమ్ లు, భరోసా సెంటర్ల ఏర్పాటు వంటి అనేక చర్యలను పోలీస్ శాఖ చేపడుతూ మహిళా దినోత్సవ స్ఫూర్తిని కొనసాగిస్తుందని తెలియజేసారు. బాధిత మహిళలకు అండగా ఉంటూ వారికి రక్షణ కల్పించడమే కాకుండా మహిళల సంరక్షణకు కూడా పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు చేపడుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు.

**– మహిళా దినోత్సవ స్ఫూర్తికి వ్యతిరేకులు నిషేధిత మావోయిస్టులు**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇటీవల మావోయిస్టులు మహిళా సాధికారత గురించి విడుదల చేసిన ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు. నిషేధిత మావోయిస్టు పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు మావోయిస్టు పార్టీలో మహిళలకు కీలక బాధ్యతలు అప్పగించిన చరిత్ర లేదని గుర్తుచేశారు. పోలిట్ బ్యూరోలో, కేంద్ర కమిటీలో మహిళలకు స్థానం కల్పించకుండా కేవలం వారిని దళ కమాండర్ స్థాయిలోపు పదవులకు మాత్రమే పరిమితం చేస్తూ మహిళా దినోత్సవం, మహిళా సాధికారత, నూతన ప్రజాస్వామ్య విప్లవం అంటూ మహిళా దినోత్సవ స్ఫూర్తికి, ప్రజాస్వామ్యానికి



విఘాతం కలిగిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ప్రజాస్వామ్యంలోనే మహిళలు వివిధ రంగాలలో రాణించగలరు. ప్రతిభా పాటిల్, ద్రౌపతి ముర్మ లు మన దేశానికి రాష్ట్రపతులు కావడమే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని తెలియజేసారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలను, ఆదివాసీ మహిళలను, మైనర్ బాలికలను విద్య, ఉపాధి నుండి దూరం చేస్తూ,బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి లాక్కొని, వారి చేత వెట్టిచాకిరి చేయిస్తూ నిషేధిత మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు మహిళల హక్కులను కాలరాస్తున్నారు. అంతేకాకుండా పార్టీలో పనిచేసే మైనర్ బాలికలు, మహిళలపై లైంగిక దోపిడికి పాల్పడుతున్నారని తెలియజేసారు. ప్రతి మహిళ తన జీవితంలో మాతృమూర్తి కావాలని కోరుకుంటుంది. కానీ నిషేధిత మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు తమ పార్టీలో పని చేసే మహిళలను మాతృత్వానికి దూరం చేస్తున్నారని తెలిపారు. మహిళా దినోత్సవం గురించి ఇటీవల ప్రకటనలు విడుదల చేసిన మావోయిస్టు నాయకుడు కొయ్యడ సాంబయ్య ఏఆజాద్ పైన గతంలో అనేక లైంగిక ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. మావోయిస్టు పార్టీ తనను తాను సంస్కరించుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై, ప్రభుత్వ విభాగాలపై ఆరోపణలు చేయడం మావోయిస్టు పార్టీ మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు.

# పోలీస్‌శాఖలో మహిళా ఉద్యోగుల పనితీరు ప్రశంసనీయం



– మహిళా దినోత్సవ వేడుకలలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు







కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఎస్పీ కార్యాలయంలో వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎస్పి జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో సమావేశమయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో సమానంగా రాణిస్తున్నారని అన్నారు.ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా అధికారులు, సిబ్బంది తమ కుటుంబాన్ని, పిల్లలను చూసుకుంటూ తమ తమ విధులను భాద్యతగా నిర్వర్తించడం ప్రశంసనీయమన్నారు. ఉద్యోగాలు చేసే మహిళలు తమ పిల్లల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవడంలో ఖచ్చితమైన అవగాహన, ప్రణాళిక కలిగియుంటారని తెలియజేసారు. పోలీస్‌శాఖలో పనిచేసే మగవారితో సమానంగా మహిళా అధికారులు కూడా నిరంతరం ధైర్యంగా ప్రజలకు సేవ చేయడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా సిబ్బంది, అధికారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ ఇటీవల గచ్చిబౌలిలో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ రత్నకుమారిని ప్రత్యేకంగా సన్మానించారు. తరువాత మహిళా అధికారులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఎస్పీ సమక్షంలో కేకును కట్ చేసి మహిళ అధికారులు సిబ్బంది తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు, కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, షీటీం ఇంచార్జి ఆరెఎస్సై రమాదేవి, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చెయ్యాలి

**–సీఎం భద్రాచలం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి.**

**–పోలవరం ప్రాజెక్టు ముంపు పై నిపుణులకమిటీ పర్యవేక్షణలో సర్వే చేపట్టాలి...**

**–ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి..**

**–కరకట్ట పటిష్టంచే పట్టి గోదావరి ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపాలి...**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల 11న భద్రాచలం పర్యటనకు రానున్న సీఎం రేవంత్ రెడ్డిని అఖిలపక్ష పార్టీలుకలసి భద్రాచలం ప్రాంతం సమస్యలపై సీఎంకు వివరించుకునే అవకాశం కల్పించాలని, భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని, అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముందుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు సమస్యలతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.. అనంతరం ఆయన ప్రసంగించారు.. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భద్రాచలంను తీవ్రంగా నష్టపరిచిందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యా%శీ% ఫలితంగా భద్రాచలం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణాభివృద్ధికి సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఈనెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం రానున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణ సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లేందుకు అఖిలపక్ష బృందానికి అవకాశం కల్పించాలని వారు కోరారు.రౌండ్ టేబుల్ సమావేశంలో రామాలయం అభివృద్ధి తోపాటు పట్టణ అభివృద్ధికి రూ 1000 కోట్లు నిధులు ఇవ్వాలని, ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వమే చొరవ చూపాలని, భద్రాచలం కేంద్రంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, గోదావరి ముంపు నుండి భద్రాచలానికి శాశ్వత ప్రాతిపదికన కరకట్ట నిర్మాణం చేపట్టాలని, రామాలయం ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని, భద్రాచలం గ్రామ పంచాయతీల మున్సిపాలిటీ స్పష్టత ఇవ్వాలని, పట్టణంలోని కూనవరం రోడ్డు చర్ల రోడ్డులో సెంట్రల్ లైటింగ్ను ఏర్పాటు చేయాలని, నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి కేటాయించాలని, పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే లైను మంజూరుకు కేంద్రం పై ఒత్తిడి తేవాలని తదితర డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని రౌండ్ టేబుల్ సమావేశం ఆమోదించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరికల తిరుపతిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్బినేని శ్రీనివాస్, సిపిఐ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ, సిపిఐ ఎంఎల్ ప్రజా బంధ నాయకులు కొండా చరణ్, ఆదివాసీ సంఘం నాయకులు పూనెం వీరభద్రం,మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శేఖర్, ఈత సంక్షేమ సంఘం నాయకులు ముద్దా పిచ్చయ్య, మైనారిటీ నాయకులు సలీం, హోటల్ అసోసియేషన్ నాయకులు జిందా, లైన్స్ క్లబ్ భద్రాచలం ప్రెసిడెంట్ బి వెంకటరెడ్డి, ఆల్ ఫన్నచర్స్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, సిపిఎం పట్టణ నాయకులు బండారు శరత్ బాబు,వై వెంకట రామారావు, ఎన్ నాగరాజు, అజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర, పిడిఎస్యు నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కప్ విజేత వెటర్నరీ, అగ్రికల్చర్ టీం

**–ఉత్కంఠగా జరిగిన ఫైనల్ టై**

**–ఇరు జట్లు సమానంగా పరుగులు చేయడంతో విజేతను నిర్ణయించిన సూపర్ ఓవర్**

**–సూపర్ ఓవర్ లో విజేతగా వెటర్నరీ, అగ్రికల్చర్**

**–బహుమతులు అందజేసిన డీఎస్పీ రవీందర్ రెడ్డి**





పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – ప్రతి క్షణం ఉత్కంఠ, ప్రతి బంతి టెన్షన్ ఇది పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరిగిన తీరు. తుది పోరులో ఇరు జట్లు సమానంగా పరుగులు సాదించడంతో సూపర్ ఓవర్ విజేతను నిర్ణయించింది. గత నాలుగు రోజులుగా గోపాలరావు పేట గ్రామంలో నిర్వహించే జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ లో వెటర్నరీ , అగ్రికల్చర్ జట్టు విజేతగా నిలిచింది. ఈ రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో వెటర్నరీ డాక్టర్స్, అగ్రికల్చర్ వర్సెస్ బిటిపీఎస్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచిన వెటర్నరీ జట్టు వారు బ్యాటింగ్ ఎంచుకున్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన వెటర్నరీ జట్టు వారు నిర్ణిత పది ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 78 పరుగులు సాదించారు. 79 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ కి దిగిన బిటిపీఎస్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో 78 పరుగులు సాదించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అనంతరం సూపర్ ఓవర్ లో వెటర్నరీ, అగ్రికల్చర్ జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మణుగూరు డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గోనడం వలన స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. చదువుతో పాటు క్రీడలలో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని, క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ టి. కరుణాకర్, ఎస్సై టి. వెంకటప్పయ్య. ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, బూరా శంకర్, కీసర సుధాకర్ రెడ్డి, మహేష్ రెడ్డి, సనప భరత్, బృహస్పతి, దిలీప్,కోటి, జగదీష్, నగేష్, విజయ్, సతీష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నామ గెలుపే ఏకైక లక్ష్యం

-అబద్ధాల కాంగ్రెస్ ను ఓడిద్దాం
-నామ గెలిస్తేనే భవిష్యత్
-ఖమ్మం లో జరిగిన పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో వక్తల ఉద్ఘాటన

























**ఖమ్మం, మార్చి 07 : సూర్య (మేజర్ న్యూస్)**

రానున్న పార్లమెంట్ ఎన్నికల సంగ్రామంలో అబద్ధాల కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి ,అభివృద్ధి ప్రదాత,బడుగు బలహీన వర్గాల పెన్నిధి నామ నాగేశ్వరరావును మంచి మెజార్టీతో గెలిపించుకుని, పార్లమెంట్‌కు పంపుదామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఖమ్మంలోని వీవీసీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,జెడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరావు, సండ్ర వెంకట వీరయ్య,మెచ్చా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు,కొండబాల కోటేశ్వరరావు , బాణోత్ మదన్‌లాల్ తదితరులు మాట్లాడారు. నీతి, నిజాయితీకి నిలువుటద్దం నామ..ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల గొంతుకై పార్లమెంట్‌లో పెద్ద ఎత్తున గళం విప్పిన సత్తా ఉన్న నాయకుడు నామ అని కొనియాడారు.కేసీఆర్,కేటీఆర్ దిశా నిర్ధేకత్వంలో పార్లమెంట్‌లో తెలంగాణ గురించి పోరాడిన గొప్ప నాయకుడు నామ అని పేర్కొన్నారు. ప్రస్తుత మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నామ గెలుపు అత్యంత అవశ్యమని అన్నారు. కేసీఆర్ , కేటీఆర్ ఖమ్మం జిల్లాకు ఎంతో ఇచ్చారు...కానీ మనం ఆయనకేమి ఇవ్వలేదు..ఇప్పుడు ఆ సమయం వచ్చిందీ..నామను భారీ మెజార్టీతో గెలిపించుకుని, కేసీఆర్‌కు గిఫ్టుగా ఇద్దామని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరం బాధ్యతతో ఎన్నికల్లో పని చేసి, పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేసుకుందామని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ దిశా నిర్ధేశకత్వంలో ప్రతి ఒక్కరం సమైఖ్యంగా ముందుకు పోదామని అన్నారు. నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల్లో అతికొద్ది సమయంలోనే ఎంతో మార్పు వచ్చిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ సునాయసంగా గెల్చుకుని తీరుతుందని అన్నారు.గత 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజాజీవితంలో ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉంటున్నానని అన్నారు. ప్రజలే నా ఆయుధమని, వారి దీవెనలే నాకు గెలుపు ఆశీస్సులని, తప్పకుండా మంచి మెజార్టీతో గెలుస్తానని అన్నారు.ఖమ్మం జిల్లా ప్రజలు రెండుసార్లు ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపితే పార్లమెంట్‌లో జిల్లా ప్రజల గొంతుకై, సమస్యలపై గళం విప్పానని, తెలంగాణ ఏర్పాటు సమయంలో కూడా పార్లమెంట్‌లో తన మొదటి ఓటును వేసి, తెలంగాణ ఏర్పాటులో ముందున్నానని అన్నారు.హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని,గత పదేళ్లలో సుభీక్షంగా ఉన్న ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులు పడుతున్నారని,కరెంట్, నీళ్లు అందక పంటలు ఎండుతున్నాయని,అనేక సమస్యలతో రైతులు ఇబ్బందిపడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఖమ్మంలో తన గెలుపు తథ్యమని నామ స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం మళ్ళీ తనకే ఉంటుందని నామ పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్ జిల్లాకు మహత్తర అవకాశాలు ఇచ్చారని, ఆయనకు మాత్రం మనం ఏమి ఇవ్వలేకపోయామని, ఇప్పుడు నామ నాగేశ్వరరావు గెలిపించుకుని, గిఫ్టుగా ఇద్దామని చెప్పారు. నామ సత్తా ఉన్నా నాయకుడని, ఢల్లీలో ఆయన నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని అన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రాణాలు ఒడ్డి సాధించిన తెలంగాణను అన్నింటా నెంబర్‌వన్‌గా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను కష్టాలు పాలు చేస్తుందని అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అంతా సమైఖ్యంగా కలిసి నామ నాగేశ్వరరావును గెలిపించుకుని,పార్టీని ముందుకు తీసుకుపోదామని పేర్కొన్నారు. నామ గెలుపే రాజకీయ లక్ష్యంగా ముందుకు సాగుదామని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కేసీఆర్,పార్టీ ఇచ్చిన ల్కెన్‌లో నామ పార్లమెంట్‌లో జిల్లా ప్రజల వాణిని ఎంతో బలంగా వినిపించారని, కష్టకాలంలో కార్యకర్తకు అండగా ఉండే నామకు అండగా నిలుద్దామని అన్నారు. నామను గెలిపించుకుంటేనే అందరికీ భవిష్యత్ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు.సమిష్టి కృషితో ఎన్నికల కదన రంగంలోకి దూకుదామని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. అన్ని అంశాలు ప్రజలు వివరించి, సమస్యలు గుర్తించి, ప్రజలకు అండగా ఉందామని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావును, వద్దిరాజు రవిచంద్రను శాలువతో ఘనంగా సన్మానించారు. అంతకముందు జిల్లా సరిహద్దుల్లో నుంచి వారిని ఊరేగింపుగా సమావేశ స్థలి వద్దకు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా భారీ కార్ల, మోటారు సైకిళ్ల ర్యాలీ జరిగింది. ఈ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, బాణోత్ మదన్‌లాల్, బాణోత్ మదన్‌లాల్, చంద్రావతి, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజు, తాటి వెంకటేశ్వర్లు, కొండబాల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ అధ్యక్షులు కూరకుల నాగభూషణం, బచ్చు విజయకుమార్, మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ వైస్ ఛైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, మధిర మున్సిపల్ ఛైర్మన్ మొండితోక జయకర్, మైనార్టీ నాయకులు ఖమర్, షౌకత్ ఆలీ,న్యాయవాద జేఏసీ నాయకులు బిచ్చాల తిరుమలరావు, పార్టీ నాయకులు పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ, ఉప్పల వెంకటరమణ, డోకుపర్తి సుబ్బారావు, మహేశ్, కృష్ణ చైతన్య, జోగేశ్వరరావు, జెడ్పీటీసీ నాగమణి, కోనేరు చిన్నితో పాటు వివిధ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపీలు, జెడ్పీటీసీ,ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## జైలును సందర్శించిన నామ, పువ్వాడ



**ఖమ్మం, మార్చి 07 : సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా కారాగారంలో రిమాండ్ లో ఉన్న బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు, మాజీ సర్పంచ్ ప్రదీప్, యువజన నాయకులు వీరేం దర్, సందీప్, రామ్, విజేత లను ములాకత్ సమయం లో ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలిసి మాట్లాడారు.

## టీజీవో ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం మహిళా విభాగం భాద్యులు ఉషశ్రీ, సుధారాణి ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి, మహిళా గెజిటెడ్ అధికారులు, టీజీవో జిల్లా నాయకులు ఈశ్వరాంభ వృద్ధ మహిళాశ్రమానికి వెళ్లి మహిళలందరికి భోజనం, పండ్లు, పలహారాలు అందించి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం టీజీవో భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, ఏలూరి పద్మను, మహిళా అధికారులను, టీఎన్జీవో మహిళా నాయకులు లలితమ్మ, డ్రైవర్ మహిళా నాయకులు సుగుణ, నాలుగో తరగతి మహిళ వజ్రమ్మ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ శేషు ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు జి. రమేష్, వాసిరెడ్డి శ్రీనివాస్, టీజీవో జిల్లా నాయకులు కనప ర్తి వెంకటేశ్వర్లు, నయిమ్ పాషా, డాక్టర్ హరికిషన్, రాయల వీరస్వామి, నాగేశ్వరరావు, మంజుల, శారద, పీవీకె శాస్త్రి, వెంకన్న, రామకృష్ణ, వీర ప్రసాద్, సరస్వతి, వేణుమాధవ్, మోదుగు వెంకటేశ్వర్లు, మోహన్, రాంబాబు, వళ్ళోజి శ్రీనివాస్, సత్యనారాయణ, కుతుంబాక శ్రీనివాసరావు, ఏటివో ప్రసన్నకుమార్ , ట్రెజరర్ డిడి సత్యనారాయణ, టీఎన్జీవో నాయకులు పొట్టపింజర రామయ్య, బాలకృష్ణ, గుంటుపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చుక్క నీరు లేని నిదానం కత్తువ !

**-జాతరకు ట్యాంకర్ల నీరు సరిపోయేనా?**

**-వేలాది మంది భక్తుల రాక కు ఏర్పాట్లు లేవాయే!!**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా పలు దేవాలయాల వద్ద భక్తుల తాకిడి విపరీతంగా ఉంటుంది.శ్రీ వైద్యనాథ స్వామి దేవాలయం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాల మధ్య నిదానం కత్తువ కాలువ ఉంది.ప్రతీ ఏటా ఈ కత్తువ జలకళతో సంతరించుకుంటుంది. భక్తులకు ప్రత్యేక ఆధారంగా నిలిచేది.ఈ ప్రాంతంలో మొక్కులు తీర్చుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు వస్తుంటారు.కానీ చుక్క నీరు లేకపోవటంతో ఈ సారి భక్తులకు తీవ్ర కష్టాలు తప్పవని తెలుస్తుంది. భక్తుల కోరిక మేరకు నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి రెండు ప్రత్యేక వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులు ఆదేశించారు.కానీ వేలాది మంది భక్తులకు నీటి సరఫరా సరిపోవని భక్తులు మండిపడుతున్నారు.



కనీసం తాగడానికి కూడా సరిపోవని ఇక స్థానాలు ఎలా చేయాలని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాగడానికి కూడా సరిపోవని... ఇక స్థానాలు ఎలా చేయాలని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దేవాలయాలకు పాలక ఆలక మండలి లేక అధికారులు పట్టించుకోవడంలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పోలంపల్లిలో గృహజ్యోతి సంబురాలు

**-సీఎం చిత్రపటానికి పాలాభిషేకాలు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మార్చి 7)గృహజ్యోతి పథకం అమలులోకి రావటంతో గ్రామాల్లో ఆనందోత్సవాలతో సంబురాలు జరుపుకుం టున్నారని విర జిల్లుతున్నాయని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్ అన్నారు.గురువారం కారేపల్లి మండలం పోలంపల్లి పంచాయతీలో గృహజ్యోతి పథకంలో వచ్చిన రాయితీ బిల్లును చూపుతూ సంబురాలు జరిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, ఎంపీ రేణుకాచౌదరి చిత్రపటాలకు పాలాభి షేకాలు చేశారు. ఈసందర్భంగా భద్రునాయక్ మాట్లాడుతూ కరెంటు బిల్లు ఉచితం కావటంతో పేదల జీవితాలలో కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ వెలుగులు నింపిందన్నారు.ఎన్నికల హామీలు ఆరింటిలో నాల్గు అమలు చేసి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సత్తా చాటిందన్నారు. ఈకార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ భీముడు, నాయకులు జర్పల కిషన్,జీ.కళ్యాణ్ , లక్ష్మణ్, ధోని,రాందాస్, బావుసింగ్,నవీన్, కున్న, వినాయక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హెల్త్ మిషన్ నిధులను విడుదల చేయాలి

**-ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని ఏ. ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**



నేషనల్ హెల్త్ మిషన్కు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్లో కేటాయించిన రూ.1000 కోట్లను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు -డిమాండ్ చేశారు. మూడు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న ఎన్.హెచ్.ఎం సిబ్బందికి వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. గురువారం ఎన్హెచ్ఎం నిధులు విడుదల చేయాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆందోళనను ఉద్దేశించి రామాంజనేయులు -మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ నందు పని చేసే ఆల్ క్యాడర్స్, రెండవ ఏఎన్ఎంలు, ఆర్బిఎస్ సిబ్బందితో పాటు మొత్తం 17వేల మంది ఉద్యోగులు నిధులు విడుదల కాక వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని ర తెలిపారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఎన్హెచ్ఎం వ్యవస్థను నాశనం చేసిందని గతంలో కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం కేటాయించాల్సి ఉండగా బిఆర్ఎస్ ఆ పని చేయలేదని ఆరోపించారు. ఉద్యోగుల సంఖ్య చాలా తక్కువగా ఉందని నియామకాలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. రెండవ ఏఎన్ఎంలు పలు రకాల విధులను నిర్వర్తించాల్సి ఉందని ఆ పనులకు తగిన రీతిలో వేతనాలు లేవని తెలిపారు. పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని దీనితో రెండవ ఏఎన్ఎంలు తీవ్ర ఇబ్బందులు - పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.1000 కోట్లను విడుదల చేసి ఎన్.హెచ్.ఎం.లో పని చేస్తున్న సిబ్బందిని ఆదుకోవాలన్నారు. ప్రతి నెల ఒకటిన వేతనాలు చెల్లించేందుకు కృషి చేయాలని లేని పక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె -లక్ష్మి నారాయణ, రెండవ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బి. వనజ, ఆర్ బిఎస్ ఖమ్మం యూనిట్ ప్రెసిడెంట్ డాక్టర్ దొడ్డా మాధవి, స్టాఫ్ నర్స్ యూనియన్ నాయకురాలు స్వాతి, ఆల్ క్యాడర్ యూనియన్ నాయకురాలు అంజలి, ఆర్బిఎస్కె వైద్యులు రామకృష్ణ, రాణి, రవీంద్రనాథ్, మణికుమార్, ఏఎన్ఎంలు విజయకుమారి, మంగమ్మ, కమల, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నా బలం.. అండ మీరే

**-బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం, మార్చి 07 : సూర్య (మేజర్ న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాకు బలం.. అండ కార్యకర్తలు, నాయకులేనని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మంలో గురువారం నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంటరీ స్థాయి సన్నాహాక స్థాయి సమావేశం సందర్భంగా మీడియాతో మాట్లాడారు. మళ్లీ చరిత్ర పునరావృతం అవడం ఖాయమని, భారీ మెజార్టీ తో తన గెలుపు తథ్యమని నామ స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు అవిశ్రాంతంగా పని చేయడం వల్ల 1 లక్షా 62 వేల మెజార్టీ పైగా సాధించి, ఘన విజయం సాధించానని గుర్తు చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్ర పునరావృతం అయ్యేలా మెజార్టీ వస్తుందని అన్నారు. కష్టకా లంలో కార్యకర్తలకు అండగా ఉండాలని కేసీఆర్ తనను పార్లమెంట్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారని చెప్పారు. కార్యకర్తలు, నాయకుల అండ, బలం చూసుకునే బరిలో నిలిచానని అన్నారు. పార్లమెంట్ లో తెలంగాణా బిల్లు సందర్భంగా మొదటి ఓటు తానే వేసి, సమర్ధించానని అన్నారు. ఖమ్మం జిల్లానే కాకుండా యావత్ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు పై అవిశ్రాంతంగా పోరాడనని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జాతీయ రహదారుల వెనుక తన సుదీర్ఘ పోరాటం ఎంతో ఉందని నామ పేర్కొన్నారు. అండగా ఉండి మంచి మెజార్టీతో గెలిపించాలని నామ నాగేశ్వరరావు కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల చిత్రపటాలకు పాలాభిషేకం

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**



మార్చి 7 రఘునాధపాలెం మండలం కోయచలక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షలు పెంచడం గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు ఎల్ పిజి గ్యాస్ సిలిండర్ 500 రూపాయల కు అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చేరుకూరి పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, చెరుకూరు ముత్తయ్య, మాదంశెట్టి సీతారాములు, అమరం అప్పారావు, బలుసుపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**కామేపల్లి సూర్య న్యూస్.**



మహిళలు అన్ని రంగాల్లో రాణించి పురుషులకు దీటు గా ఎదగాలని మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుడిపూడి శ్రీని వాసరావు, ఎం నరసింహా రావు, మున్వర్, రమేష్ పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కామేపల్లి మండలంలోని ఉపాధ్యాయినులకు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి తారా దేవిని సన్మానం చేయడం జరిగింది. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధాన ఉత్సవం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు, పి రాములు, మురళీధర్ రెడ్డి, ఎం నరసింహా రావు, వెంకటేశ్వర స్వామి, జి విద్యాసాగర్, ఎండి మున్వార్ అహ్మద్, బి రమేష్, బి సీతారాం ఏ బాబురావు ఎం రామారావు తదితరులు పాల్గొన్నారు

# సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎంపీడీవో యం.యర్రయ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కొత్తగా ఏర్పాటైన ప్రజాపాలన స్పెషల్ హెల్ప్ డెస్స్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య అన్నారు.మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ఎంపీడీఓ సందర్శించారు. అక్కడికి వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అప్లికేషన్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దరఖాస్తులలో ఏ సమస్యలు ఉన్నా... లబ్దిదారులు ఎంపికలో తప్పుల సవరణ,పూర్తి సమాచారం అందించేందుకు ఈ కేంద్రాలు పని చేయనున్నాయని పేర్కొన్నారు. ఉదయం 10.30 నుంచి,సాయంత్రం 5 వరకు కేంద్రం పని చేస్తుందని అన్నారు. దరఖాస్తుదారులకు సలహాలు,సూచనలు చేసిలబ్ధిదారులకు పథకం అందేలా ఈ కేంద్రం పనిచేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్బీఐ బ్యాంక్ ముందు నిరసన

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



ఎస్బీఐ బ్యాంకు నుండి బీజేపీ పార్టీకి ఎలక్టోరల్ బాండ్ ల ద్వారా వచ్చిన విరాళాల వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోనకల్ లోని ఎస్బీఐ బ్యాంకు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీటీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం బీజేపీ పార్టీకి వచ్చిన విరాళాల వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మరీదు శ్రీనివాసరావు నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నిలయంలో ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు

## -అనాథ దివ్యంగా పిల్లలకు అన్నదానం



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, మోహన్ రావు దంపతుల సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ వేడుకలను గురువారం బోనకల్ లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు ఘనంగా నిర్వహించారు. వారి దత్త పుత్రిక సోనూ చేతులమీదుగా శాంతి నిలయంలో ఉన్న అనాథ దివ్యంగా పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సామాజిక బాధ్యతతో సేవ చేయాలనే ఆలోచన, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యాంగులకు చేయూత అందించాలని కోరారు. నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ జీవితంలోని ప్రతి ముఖ్యమైన వేడుకలను శాంతి నిలయంలో జరుపుకుంటున్న గుడిమెట్ల రజిత, మోహన్ రావు దంపతులకు శాలువాలు కప్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతి నిలయం సిస్టర్స్ ప్రేమ, శృతి, శ్యామల, రోషాలియా తదితరులు పాల్గొన్నారు.

# 10 తారీకు జరిగే రీజియన్ మీట్‌ను జయప్రదంచేయండి

## -రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**





ఖమ్మం జిల్లాలో రీజియన్ త్రీ లో ఉన్న జోన్ 1 జోన్ 2 జోన్ 3 ఖమ్మం క్లబ్బు ఖమ్మం గ్రేట్ ఖమ్మం స్తంభాద్రి ఖమ్మం స్టార్స్ వైరా లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ మధిర గోల్డ్ క్లబ్బు కల్లూరు లయన్స్ క్లబ్ తల్లాడ ఏవీఎం బంజర క్లబ్బులు అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు జోన్ చైర్మన్లు జిల్లా కమిటీ సభ్యులు పదో తారీకు ఆదివారం శ్రీ హరి హరి సుత అయ్యప్ప క్షేత్రం దగ్గర ఉన్న నిమిషాంబిక కళ్యాణమంటపంలో జరిగే రీజియన్ మీట్ ను జయప్రదం చేయాలని రీజియన్ చైర్ పర్సన్ లగపాటి ప్రభాకర్ రావు ఈరోజు జరిగిన సమావేశంలో తెలిపారు. పదో తారీకు జరిగే రీజియన్ మీట్ లో బ్యానర్ ప్రదర్శన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమం ఉంటుందని. తెలిపారు 8 నెలల కాలంలో క్లబ్బులు చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డులు కూడా ఉంటాయని ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి క్లబ్బుల కార్యక్రమాలు మొదలవుతాయని కావున సభ్యులతో పాటుగా కుటుంబ సభ్యులు కూడా సకాలంలో సమయపాలన పాటించి పాల్గొని రీజియన్ మీట్ జయప్రదం చేయాలని ప్రభాకర్ రావుతెలిపారు. రీజియన్ మీట్ ప్రోగ్రాం చైర్ పర్సన్ వుంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ రీజియన్ మీట్ కు ముఖ్యఅతిథిగా ఎన్నారై ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ బాబు బయన్న స్పెషల్ ఇన్వైట్ గా వైస్ డిస్టిక్ గవర్నర్ టు నంబూరి మధుసూదన్ రావు కీనోట్ స్పీకర్ గా డాక్టర్ కాపా మురళీకృష్ణ గెస్ట్ ఆఫ్ ఎక్సెన్స్ గాట్ అంబాసిడర్లు మోత్కూరు మురళీధర్ రావు వెంపటి లక్ష్మినారాయణ దారా కృష్ణారావు ఏ రాఘవరెడ్డి గెస్ట్ ఆప్ ఆనర్స్ గా జి ఎల్ టి కోఆర్డినేటర్ కొండపల్లి రేణుక జీఎస్టీ కోఆర్డినేటర్ దశరధి జిల్లా జిఈటి కోఆర్డినేటర్ శివ శంకర్ సింహాద్రి ఎఫ్ డబ్ల్యూ సి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి జోన్ చైర్మన్ లు డి పి సి రావు డాక్టర్ శ్రీధర్ గౌడ్ చలువాది నగేష్ తదితరులు పాల్గొంటారని కావున రీజియన్ మీట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రీజియన్ సెక్రెటరీ వై బుచ్చి రామారావు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




నగరంలో గల స్థానిక శ్రీనగర్ కాలనీలోని, రెజొనెన్స్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, సంప్రదాయంగా, రాజకీయంగా ఎన్నో అవరోదాలను అధిగమించి వారి అద్భుతమైన నైపుణ్యాలను వారు పొందిన విజయాలకు సూచికగా ప్రతి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, మహిళా సాధికారతే దేశాభివృద్ధి అని మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ దేవతలు తిరుగుతారని నేటి బాలికలు కూడా ఆదర్శ మహిళల దారిలో నడిచి పోటి ప్రపంచంలో నిలవాలని ఇలా ఎంతో స్పూర్తి ధాయకమై ప్రసంగం చేసి అందరికి "మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, స్త్రీలను గౌరవించడం అందరి విధి అని సావిత్రిబాయి పూలె, మదర్ థెరిస్సా, మలాల యూసఫ్ జై, కల్పనా చావ్లా, సరోజిని నాయుడు వంటి ఎందరో మహిళలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారన్నారు. రెజొనెన్స్ శ్రీనగర్‌లో బాలికలకు ఆత్మ విశ్వాసం, పోటీతత్వంతో పాటు అన్ని రంగాలలో తీర్చిదిద్దాడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని బాలికలను తిరుగులేని శక్తులుగా మారుస్తామని తెలియజేస్తూ అందరికి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం

## -జెఎస్ఎస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై. రాధాకృష్ణ

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మార్చి 7 ఖమ్మం నగరం నైపుణ్యాలతోనే మహిళలు అభివృద్ధి సాధన అని అంతర్జాతీయ మహిళదినోత్సవ కార్యక్రమంలో 5వ 6వ డివిజన్ కార్పొరేటర్స్, ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై.రాధాకృష్ణ అన్నారు.ఖమ్మం టౌన్ ఖానాపురం లోని బాలాజీ నగర్, ప్రశాంతి నగర్ సెంటర్స్ నందు ఖమ్మం జిల్లాలో జనశిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణలు టైలరింగ్ హ్యాండ్ ఎంబ్రాయిడర్ బ్యూటిషన్ జ్యూట్ బ్యాగ్స్ బ్యాంబూ ఆర్టికల్స్ కంప్యూటర్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ తదితరులు గత 15 సంవత్సరాలనుండి నిర్వీరామంగా శిక్షణలు ఇస్తూ జిల్లాలో వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తూ మహిళలు యువత స్వయం శక్తితో ఎదిగేటట్లు ఈ సంస్థ ఎంతగానో తోడ్పాటు నిస్తున్నదని ఈ శిక్షణలను ఆర్గనైజ్ చేస్తున్న జనశిక్షన్ సంస్థాన్ డైరెక్టర్ వై.రాధాకృష్ణ ను 5వ డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన భారతి, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమాలు ఇంత విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తున్న రిశోర్స్ పర్సన్స్ శాంతి,జాస్మిన్ కు స్టాఫ్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ రిశోర్స్ పర్సన్స్ ప్రతిభను గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా వారికి ప్రశంషా పత్రాలు మెమోంటో లను అందించి శాలువాతో సత్కారించడం జరిగినది అని డైరెక్టర్ రాధాకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 5వ డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన



భారతి, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, జెఎస్ఎస్ డైరెక్టర్ వై.రాధాకృష్ణ, జెఎస్ ఎస్ స్టాఫ్, రిశోర్స్ పర్సన్స్ శాంతి, జాస్మిన్ పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో మహిళలను ఉద్దేశించి వక్తలు మాట్లాడారు మహిళలు అన్నిరంగాలలో ముందుకు వెళ్లాలని స్వయం శిక్షణలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావాలంబానా పొందాలని మహిళా ఒక శక్తిగా ఎదగాలని అన్నారు సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ మహిళా వంట్టింటికే పరిమితం కాదు పారిశ్రామిక వేత్తలుగాను రాజకీయ వేత్తలుగాను ఆర్థిక వేత్తలుగాను ఎదిగినప్పుడే నిజమైన మహిళా సాధికారతని తెలిపారు. ఈ కార్యక్రమానికి 5వ డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన భారతి, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, జెఎస్ఎస్ డైరెక్టర్ వై.రాధాకృష్ణ, జెఎస్ఎస్ స్టాఫ్, రిశోర్స్ పర్సన్స్ శాంతి, జాస్మిన్ రాణి జెఎస్ఎస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహిళాభి వృద్ధే ధ్యేయం



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

మహిళలు ఇందిరాగాంధీని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక రాజకీయ చైతన్యం కలిగి ఉండాలి. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ మహిళలు ఇందిరా గాంధీని, ఆదర్శంగా తీసుకొని రాజకీయ చైతన్యం తో, మహత్మ సావిత్రి బాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక చైతన్యంతో ముందడుగు వేయాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈరోజు కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, మెహందీ కార్యక్రమం, ఓటర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని, పాత సాంప్రదాయాలను కట్టుబాట్లను పక్కకు నెట్టి, చదువుకోవాలని, ఇంటికి దీపం ఇల్లాలు అన్నట్లు పిల్లలకు చదువు విజ్ఞానము నేర్పించవలసిన బాధ్యత మహిళలదేనని, రాజకీయ చైతన్యంతో ముందడుగు వేసి దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ వీరభద్రం, మండల ఏపిఎం సురేంద్రబాబు, అనురాధ నాగేంద్రబాబు, మల్లయ్య వంశీ అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మహిళాల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యం

## –బోనకల్ ఘనంగా మహిళా దినోత్సవం





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందని బోనకల్ తహశీల్దార్, ప్రత్యేక అధికారి అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. మండల కేంద్రంలోని బోనకల్ జిపి కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి దామాల కిరణ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఎంపీఓ వ్యాకరణం వెంకట శాస్త్రి, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలు సహజంగా ఉండే ఓర్పు, సహనంతో కుటుంబాలను తీర్చదిద్దుతారన్నారు. సమాజ సేవలోనూ ముందుండటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మహిళలతో సృష్టి మనుగడ సాధ్యమవుతుందని, వారిపై వివక్షత లేకుండా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని, వారికి సముచిత స్థానం కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఎంపీఓ వ్యాకరణం వెంకట శాస్త్రి, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్ లు మాట్లాడుతూ మహిళలు క్రీడలు, ఉద్యోగాలు లాంటి ప్రతీ రంగంలో ముందుండాలన్నారు. క్రీడాపోటీల్లో పాల్గొని దేశానికి పేరు తీసుకురావాలన్నారు. మహిళలు చదువు, ఉద్యోగం, రాజకీయం, సామాజిక రంగాల్లో రాణించాలని వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ అన్నారు. పిల్లలకు నైతిక విలువలు నేర్పించాలని సూచించారు. బోనకల్ గ్రామంలో ప్రజలకు తమవంతు విధిగా సేవలు అందించిన మహిళలకు మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ వార్డు సభ్యురాలు తెల్లాకుల రజనీ, అంతోటి జయ కుమారి, అంగన్వాడీలు మిరియాల రమాదేవి, గుత్తా నాగమణి, కోటపర్తి ప్రసున్నాంబ, ఆశా కార్యకర్తలు గద్దె తులసీ, మరీదు లీలా కుమారి, గంగుల విజయలక్ష్మీ, వంగల దుర్గ, ఐకేపీ గ్రామ దీపికలు మోర్ల పద్మ, రేణుక లను పూలమాలతో శాలువా లతో ఘనంగా సన్మానించారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం పద్మలత నేతృత్వంలో మహిళా దినోత్సవ వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ దామాల కిరణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, పంచాయితీ సిబ్బంది రమేష్, నాగరాజు, దస్తగిరి, వేంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మిద్దె తోటలపై దృష్టి పెట్టాలి

## –రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





సూర్య న్యూస్ మార్చి (7) :

ఆహార కల్తీని అరికట్టేందుకు మహిళలు మిద్దె తోటల నిర్వహణకు మహిళమ ణులంతా ముందుకు రావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. హైద్రాబాద్ లోని రెడ్ హీల్స్ సురాన ఆడిటోరియంలో రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మిద్దె తోట అవార్డ్స్ ప్రోగ్రాం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. మిద్దె తోటల పెంపకం కు మహిళలు ముందుకు రావాలని రైతు నేస్తం తుమ్మేటి రఘోత్తమ రెడ్డి మిద్దెతోట పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. మిద్దెతోట కు సంబంధించి రాయితీలు, ప్రోత్సాహకాలు కొనసాగించేందుకు ప్రయత్నం చేస్తదని మంత్రి చెప్పారు. మహిళలు ఇంటిల్లిపాది కి అవసరమైన కూరగాయలు, పండ్లు పండిస్తూ ముందుకు సాగాలని మంత్రి కోరారు. ఈసందర్భంగా రైతు నేస్తం నాగేశ్వరరావు ను మంత్రి అభినందించారు.

**రైతు నేస్తం మిద్దె తోట అవార్డ్ గ్రహీతలు వీరే..**

ఖమ్మం కు చెందిన కె.శ్రీనివాస్, కోనసీమ జిల్లా జొన్నడకు చెందిన బి.మాధవి, సంగారెడ్డి కి చెందిన బి.మల్లీశ్వరి..మొత్తం 25 మంది అవార్డ్ లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు ఎం. కోదండ రామిరెడ్డి, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కళా రంగంలో అవార్డులు, బిరుదులు ఆమె సొంతం

## – నాన్న ప్రోత్సాహంతోనే నాటక రంగ ప్రవేశం



కల్లూరు సూర్య న్యూస్ మార్చి (7) :

ఆమె చక్కని ఆహార్యంతో రంగస్థల వేదిక పైకి ప్రవేశిస్తే ప్రేక్షకులు మైమరిచి పోవాల్సిందే . ఆమె నటన సౌరభావాన్ని రంజింప చేస్తుంది. స్త్రీ, పురుషుల పాత్ర ఏదైనా అలవోకగా అట్టి పాత్రకు జీవం పోసి రాణిస్తారు. సజీవ దృశ్యమైన నాటకం తన ప్రాణంగా ,కళను పోషిస్తున్నారు. అక్షర జ్ఞానం లేని కళాకారిణి ,పద్యాలను సులువుగా చెప్పడం లో ఆమెకు ఆమె సాటి.పౌరాణిక నాటకంలో పద్యం పాడితే ప్రేక్షకులు పరవశించి పోతారు, ఆమె ఎవరో కాదు.

**– వివరాలు ఇలా ఉన్నాయి :**

ఖమ్మం జిల్లా,కల్లూరు మండలం ఎర్రబంజరు గ్రామానికి చెందిన ,నంద్యాల సక్కు అలియాస్ సత్య కుమారి. పౌరాణికం, సాంఘికం, జానపద నాటకాలు, బుర్రకథలు ఇలా అన్ని రంగాల్లో ముప్పై ఏళ్లుగా అప్రతిహాత ప్రదర్శనలతో జాతీయ స్థాయి అవార్డులు సాధిస్తూ, కళామ తల్లి ముద్దుబిడ్డగా జిల్లాకు వన్నె తీసుకొచ్చారు.

**తండ్రి నుంచి అందిపుచ్చుకున్న కళ**

పైళ్ళ రాఘవులు నాటకరంగ కళాకారుడు. ఆయన ఆరో సంతానంగా పుట్టిన సక్కును చిన్ననాటి నుంచి నాటకాల వద్దకు, తండ్రి వెంట వెళ్లే వారు. దీంతో నాటక రంగంపై ఎంతో మక్కువ పెంచుకున్నారు. స్వతహాగా రంగస్థలం ప్రవేశం ఉన్న కుటుంబం కావడం, కళపైఅభిమానం, తండ్రి ప్రోత్సాహంతో వీరయ్య నాయుడు, పిచ్చేశ్వరరావు గురువుల వద్ద శిక్షణ తీసుకొని , ఆమె కూడా తన పదిహేనో ఏటే రంగ స్థలం పై కాలు మోపారు. ఆనాటి నుంచి విభిన్న పాత్రలను పోషిస్తూ ,పలువురి ప్రశంసలతో పాటు అనేక బిరుదులు, సత్కారాలు పొందారు. జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు సైతం విజయాన్ని చేజిక్కిచ్చుకున్నారు. ఒక్కో ఏడాదిలో అరవైకి పైగా ప్రదర్శనలు చేస్తూ, నాటకరంగంలో రాణిస్తున్నారు.

**ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పాత్రలు**

సత్యహరిశ్చంద్ర నాటకంలో చంద్రమతి పాత్రకు ఎక్కువ బహుమతులు తెచ్చి పెట్టాయి. బ్రహ్మం గారి నాటకంలో ఆదాంబీ, ఈశ్వరీ పాత్రలతో పాటు, రామాంజనేయ యుద్ధం నాటకంలో శాంతిమతి, తిరుపతమ్మ నాటకంలో తల్లి పాత్ర, పూలరంగడు నాట కంలో ఎస్సై పాత్ర ఇలా లింగబేధం లేకుండా కళాభిమానులను అలరించే పాత్రల తో ఆహుతులను మెప్పిస్తున్నారు .

**అవార్డులు బిరుదులు**

2016లో కళాసౌరభ అవార్డు అందు కున్నారు. 2017లో విశాఖపట్నంకు చెందిన మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఉగాది పురస్కార్, 2018లో వే ఫౌండేషన్ జాతీయ స్థాయి కళాకారిణి అవార్డును, 2023 మార్చి 18 వ తారీఖున కళావాణి బిరుదు బంగారు అంగుళీకం అందుకున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు లభించాయి. గాంధర్వ గాయని, గాన సుధ, నటగానమంజరి, జూనియర్ గూడురు సావిత్రి, కళ సౌరోభామ, నటగాన కోకిల, నాట్య మయూరి, మాధుర్యగాన కోకిల, కళావాణి బిరుదులు అందుకున్నారు.

**కళలను ప్రోత్సహించాలి**

రంగస్థలంలో అత్యంత ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్న సత్యకుమారి కళాభిమానాన్ని పొందారు. అంతరించిపోతున్న నాటక రంగంలో మొక్క వోని దీక్షతో నాటకాలను ప్రదర్శిస్తూ మన్న లను పొందుతున్నారు. నాటక రంగ కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని ఆమె కోరుతున్నారు. పౌరాణిక నాటకాలను ప్రదర్శిస్తూ తమ పాత్రను బ్రతికిస్తున్న కళా శిరోమణి నంద్యాల సత్యకుమారి కళాకారులకు స్ఫూర్తినిస్తుంది.